www.prajavinikidi.com
RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి
8978701613,7013016545

సంపుటి - 3 సంచిక -53 శుక్రవారం 23 మే 2025 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజిలు -6 వెల - 3/-

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

## పాకిస్థాన్‌ను మోకాళ్లపై
# కూర్చోబెట్టాం

సిందూరం తుడిచిన వాళ్లకు ఆపరేషన్ సిందూర్‌తో జవాబిచ్చాం

ఉగ్రవాదులను ఉసిగొల్పితే ఇక అంతే సంగతులు

మరోమారు పాక్‌ను హెచ్చరించిన ప్రధాని మోడీ

రాజస్థాన్ బికనీర్ వేదికగా పలు స్టేషన్లకు వర్చువల్‌గా ప్రారంభం



2లో

## గ్రామీణులతో పవన్ కల్యాణ్
# మాటా మంతి



- వినూత్న కార్యక్రమాన్ని ప్రారంభించిన పవన్ కల్యాణ్ ..
- మంగళగిరి క్యాంపు కార్యాలయం నుంచి నేరుగా వెండితెరను
- వేదికగా రావివలస గ్రామస్తులతో మాట్లాడిన పవన్ కల్యాణ్
- పవన్‌కు సమస్యలు విన్నవించిన గ్రామస్తులు
- అభివృద్ధి పనుల గురించి అడిగి తెలుసుకున్న పవన్ కల్యాణ్

2లో

## కమీషన్ల నుంచి డైవర్షన్ కోసమే
# కాళేశ్వరం డ్రామా

కాంగ్రెస్, బీజేపీ దొంగలే మేడిగడ్డ దగ్గర బాంబు పెట్టారేమో



కాళేశ్వరంను బాంబులు పెట్టి పేల్చారేమో

కెసిఆర్ పేరు లేకుండా చేసేందుకే కుట్రలు

వరంగల్ సభ విజయవంతం కాగానే నోటీసుల డ్రామాలు

అందాల పోటీలతో దుబారా ఖర్చులు

సిఎం రేవంత్, భట్టి మధ్యనా ఈ అందాల పోటీలు

పార్టీ కార్యకర్తల సమావేశంలో కెటిఆర్ విమర్శలు



హైదరాబాద్,**మే22ప్రజావినికిడి,** కాళేశ్వరం విషయంలో నిజం నిలకడగా తేలుతుందని, ఒక బ్యారేజీలో రెండు పగుళ్లు వస్తే ఏదో అయినట్లు చేస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ మరోమారు మండిపడ్డారు. ఈ కాంగ్రెస్, బీజేపీ దొంగలే మేడిగడ్డ దగ్గర బాంబు పెట్టి పేల్చేశారని నా అనుమానం అంటూ అసహనం వ్యక్తం చేశారు. పాలమూరులాగే కాళేశ్వరంలోనూ నిజం తెలుస్తుంది. చిల్లిగవ్వ పుట్టడం లేదంటూనే అందాల పోటీలు పెడుతున్నారు. మిగతాది 2లో...

## తెలుగు రాష్ట్రాలకు నీటి విడుదల

తెలుగు రాష్ట్రాలకు కృష్ణా జలాలు: కేఆర్ఎంబీ కీలక ఉత్తర్వులు

ఏపీకి 4, తెలంగాణకు 10.26 టీఎంసీలు కేటాయింపు

కృష్ణా నదీ యాజమాన్య బోర్డు ఆదేశాలు జారీ

శ్రీశైలం, సాగర్‌లో నీటి వినియోగానికి నిర్దిష్ట స్థాయిలు



2లో

## వాషింగ్టన్‌లో ఇజ్రాయెల్ దౌత్య సిబ్బందిపై
# కాల్పులు, ఇద్దరు మృతి


క్యాపిటల్ యూదు మ్యూజియం దగ్గర ఘటన, నిందితుడు ఎలియాస్ రోడ్రిగ్జ్ అరెస్ట్

అరెస్ట్ సమయంలో "ఫ్రీ పాలస్తీనా" అంటూ నిందితుడి నినాదాలు

హత్యలను తీవ్రంగా ఖండించిన భారత విదేశాంగ మంత్రి జైశంకర్

యూదు వ్యతిరేక చర్యేనన్న ట్రంప్

2లో



# కేసీఆర్‌కు కవిత సంచలన లేఖ

హైదరాబాద్, **మే22ప్రజావినికిడి,**
తెలంగాణ రాజకీయాల్లో సంచలన పరిణామం చోటు చేసుకుంది. బీఆర్ఎస్ అధినేత, తన తండ్రి కేసీఆర్ తీరుపట్ల ఎమ్మెల్సీ కవిత ధిక్కార స్వరం వినిపించారు. పార్టీ తీరుపై నేరుగా కేసీఆర్‌కే ప్రశ్నలు సంధించారు కవిత. తన సందేహాలను వ్యక్తం చేస్తూ గురువారం నాడు కేసీఆర్‌కు సంచలన లేఖ రాశారు కవిత. ఈ లేఖలో బీజేపీతో బీఆర్ఎస్ దోస్తీ వ్యవహారాన్ని పరోక్షంగా ప్రస్తావించారు కవిత. ఇంకా ఈ లేఖలో ఆమె ఏమన్నారు.. కేసీఆర్‌కు ఎలాంటి ప్రశ్నలు సంధించారనే వివరాలను ఇప్పుడు తెలుసుకుందాం..



%బీఆర్ఎస్ నిర్ణయాలు, వ్యవహారాలపై సూటిగా ప్రశ్నలు సంధిస్తూ పార్టీ అధినేత కేసీఆర్‌కు లేఖ రాశారు ఎమ్మెల్సీ కవిత. పార్టీ లీడర్స్‌కి యాక్సెస్ ఇవ్వడం లేదంటూ కవిత తన లేఖలో ఆరోపించారు. మై డియర్ డాడీ అంటూ కేసీఆర్‌కు లేఖ రాసిన కవిత.. బీజేపీతో బీఆర్ఎస్ వ్యవహరిస్తున్న తీరుపై తన సందేహాలను వ్యక్తం చేశారు. బీజేపీతో పొత్తు అంశంపై సిల్వర్ జూబ్లీ సభలో కూడా క్లారిటీ ఇవ్వలేదన్నారు. బీజేపీ మీద రెండు నిమిషాలే మాట్లాడారని.. ఆ పార్టీపై ఇంకా బలంగా మాట్లాడాల్సిందని కవిత అభిప్రాయపడ్డారు. బీజేపీతో బీఆర్ఎస్ పొత్తుమిగతాది 2లో...

## రాజీవ్ యువ వికాసానికి
# నోడల్ అధికారి



హైదరాబాద్, **మే22ప్రజావినికిడి,**
ఉద్యోగ అవకాశాలు రానటువంటి నిరుద్యోగ యు వతకు స్వయం ఉపాధి కల్పించడానికి రా ష్ట్రంలో ఐదు లక్షల మందికి రాజీవ్ యువ వికాస పథకం శాంక్షన్ లెటర్స్ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం దినోత్సవం జూన్ 2న అందించాలని ప్రభుత్వం నిర్దేశించుకున్న లక్ష్యాన్ని చేరుకోవడానికి బ్యాంకర్లు సహకరించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కోరారు. మిగతాది 2లో...

## హైదరాబాద్‌కు 2వేల
# ఎలక్ట్రిక్ బస్సులు

పీఎం ఈ-డ్రైవ్ పథకంలో భాగంగా కేంద్రం నిర్ణయం

కేంద్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి కుమారస్వామి వెల్లడి

దేశవ్యాప్తంగా ఐదు నగరాలకు మొత్తం 14,028 బస్సులు

రెండేళ్లలో రూ.10,900 కోట్ల ఆర్థిక కేటాయింపు

ఈ-అంబులెన్స్‌లు, ఈ-ట్రక్కులకు కూడా నిధులు



హైదరాబాద్, **మే22ప్రజావినికిడి,**
హైదరాబాద్ నగర ప్రజలకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త అందించింది. పర్యావరణ హితమైన ప్రజారవాణాను ప్రోత్సహించే దిశగా చేపట్టిన పీఎం ఈ-డ్రైవ్ పథకం కింద నగరానికి 2,000 ఎలక్ట్రిక్ బస్సులను కేటాయించినట్లు కేంద్ర భారీ పరిశ్రమల మంత్రిత్వ శాఖ గురువారం ప్రకటించింది. ఈ నిర్ణయంతో హైదరాబాద్‌లో ప్రజా రవాణా వ్యవస్థ మరింత బలోపేతం కావడంతో పాటు, కాలుష్య నియంత్రణకు కూడా దోహదపడనుంది. కేంద్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి హెచ్.డి. కుమారస్వామి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎలక్ట్రిక్ బస్సుల కేటాయింపుపై ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ సమావేశంలో తెలంగాణ, కర్ణాటక, ఢిల్లీ, గుజరాత్ రాష్ట్రాలపై ప్రధానంగా దృష్టి సారించారు. పథకం ప్రస్తుత దశలో బెంగళూరుకు సుమారు 4,500, ఢిల్లీకి 2,800, అహ్మదాబాద్‌కు 1,000, సూరత్‌కు 600 బస్సులతో పాటు హైదరాబాద్‌కు 2,000 ఎలక్ట్రిక్ బస్సులను అందజేయనున్నట్లు మంత్రిత్వ శాఖ ఒక అధికారిక

## భారతీయ రైల్వేలో సరికొత్త అధ్యాయానికి నాంది

- కేంద్ర భారీ ఉక్కు పరిశ్రమల శాఖ మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ



3లో.

# వాషింగ్టన్‌లో ఇజ్రాయెల్ దౌత్య సిబ్బందిపై కాల్పులు, ఇద్దరు మృతి

### హత్యలను తీవ్రంగా ఖండించిన భారత విదేశాంగ మంత్రి జైశంకర్ -ఇది యూదు వ్యతిరేక చర్యేనన్న అమెరికా అధ్యక్షుడు ట్రంప్

న్యూఢిల్లీ **మే22ప్రజావినికిడి,**
అమెరికా రాజధాని వాషింగ్టన్ డీసీలో దారుణ ఘటన చోటుచేసుకుంది. ఇజ్రాయెల్‌కు చెందిన ఇద్దరు దౌత్య కార్యాలయ సిబ్బందిని ఓ దుండగుడు కాల్చి చంపడం తీవ్ర కలకలం రేపింది. నిందితుడిని అదుపులోకి తీసుకునే సమయంలో "ఫ్రీ పాలస్తీనా" అంటూ నినాదాలు చేయడం గమనార్హం. ఈ దారుణ హత్యలను భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ తీవ్రంగా ఖండించారు. దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.
వాషింగ్టన్ డీసీలోని క్యాపిటల్ యూదు మ్యూజియం సమీపంలో బుధవారం సాయంత్రం ఈ ఘటన జరిగింది. మ్యూజియంలో జరిగిన ఓ కార్యక్రమానికి హాజరై తిరిగి వస్తున్న ఇజ్రాయెల్ దౌత్య సిబ్బంది (ఒక పురుషుడు, ఒక మహిళ)పై నిందితుడు కాల్పులకు తెగబడ్డాడు. ఈ ఘటనలో వారు అక్కడికక్కడే మృతి చెందారు. నిందితుడిని చికాగోకు చెందిన 30 ఏళ్ల ఎలియాస్ రోడ్రిగ్జ్‌గా గుర్తించారు.
ఈ హత్యలను భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ తీవ్ర పదజాలంతో ఖండించారు. "వాషింగ్టన్ డీసీలో ఇజ్రాయెల్ దౌత్యవేత్తల హత్యను తీవ్రంగా ఖండిస్తున్నాం. వారి కుటుంబ సభ్యులకు, సహోద్యోగులకు మా ప్రగాఢ సానుభూతి. దోషులను చట్టం ముందు నిలబెట్టి శిక్షించాలి" అని జైశంకర్ ఎక్స్ (ట్విట్టర్) వేదికగా పేర్కొన్నారు. జైశంకర్ పోస్టుకు ఇజ్రాయెల్ విదేశాంగ మంత్రి గిడియాన్ సేర్ స్పందిస్తూ, "ధన్యవాదాలు, ప్రియ మిత్రమా!" అని బదులిచ్చారు.

**ట్రంప్ ఆగ్రహం, దర్యాప్తు**
ఈ దారుణ ఘటనపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. "ద్వేషానికి, రాడికలిజానికి అమెరికాలో స్థానం లేదు. ఈ హత్యలు యూదు వ్యతిరేకతతో జరిగినవే. ఇలాంటి భయంకరమైన ఘటనలు తక్షణమే ఆగాలి" అని ట్రంప్ తన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ట్రూత్ సోషల్‌లో పోస్ట్ చేశారు. మృతుల కుటుంబాలకు ఆయన సంతాపం తెలిపారు. అధికారులు ఈ ఘటన వెనుక ఉన్న ఉద్దేశ్యం, ఏదైనా ఉగ్రవాద సంస్థతో సంబంధాలు ఉన్నాయా అనే కోణంలో దర్యాప్తు ముమ్మరం చేశారు. ఇజ్రాయెల్ కూడా తమ దౌత్య కార్యాలయాల వద్ద భద్రతను కట్టుదిట్టం చేసినట్లు సమాచారం.

# పాకిస్థాన్‌ను మోకాళ్లపై కూర్చోబెట్టాం

జయపుర,**మే22ప్రజావినికిడి,**
మన మహిళల సిందూరాన్ని తుడిచిన వాళ్లను మట్టిలో కలిపేశామని ప్రధాని మోడీ అన్నారు. మన భద్రతా బలగాలు పాకిస్థాన్‌ను మోకాళ్లపై కూర్చోబెట్టాయని ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. ఏప్రిల్ 22న జరిగిన ఉగ్రదాడికి 22 నిమిషాల్లో బదులిచ్చాయని పేర్కొన్నారు. ఆపరేషన్ సిందూర్ ను ఉద్దేశించి ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు. ఆపరేషన్ సిందూర్‌లో ఉగ్రవాదుల ఏరివేతకు త్రివిధ దళాలకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చామని, ఈ ఆపరేషన్ విజయవంతం కావడంతో దేశ ప్రజలంతా గర్విస్తున్నారని అన్నారు. రాజస్థాన్‌లో పర్యటిస్తున్న సందర్భంగా బికనీర్‌లో ఏర్పాటు చేసిన సభలో పహల్గామ్ గురించి మాట్లాడుతూ.. ఉద్వేగపూరితంగా ప్రసంగం చేశారు. ఆపరేషన్ సిందూర్ ద్వారా ఉగ్రవాదులను అంతం చేశామని తెలిపారు. కేంద్రం త్రివిధ దళాలకు పూర్తి స్వచ్ఛ ఇచ్చిందని గుర్తుచేశారు. మన దళాలు చక్ర వ్యూహాలు పన్ని శత్రువులను ఉక్కిరిబిక్కిరి చేశాయని తెలిపారు. ఏప్రిల్ 22న జరిగిన పహల్గామ్ ఉగ్ర దాడికి జవాబుగా 22 నిమిషాల్లోనే ఆపరేషన్ సిందూర్ ద్వారా ఉగ్రవాదుల్ని మట్టుబెట్టినట్లు చెప్పారు. భారత్‌లో రక్తపుటేర్లు పారించిన వాళ్లను ముక్కలు.. ముక్కలు చేసినట్లు మోడీ పేర్కొన్నారు. మే 7న చేపట్టిన ఆపరేషన్ సిందూర్ ద్వారా జైష్-ఎ-మొహమ్మద్, లష్కరే-ఎ-తోయిబా మరియు హిజ్బుల్ ముజాహిదీన్ వంటి ఉగ్రవాద గ్రూపులతో అనుబంధంగా ఉన్న దాదాపు 100 మంది ఉగ్రవాదులు హతమయ్యారని తెలిపారు. ఉగ్రవాదంపై పోరాటానికి భారతదేశం ఐక్యంగా ఉందని చెప్పారు. పహల్గామ్ ఉగ్రవాద దాడి 140 కోట్ల మంది భారతీయులను కదిలించిందన్నారు. ఆపరేషన్ సిందూర్ ద్వారా ఉగ్రవాదుల గుండెపై దాడి చేశామన్నారు. సైన్యానికి పూర్తి స్వేచ్ఛ నివ్వడంతోనే ఇదంతా జరిగిందని మోడీ చెప్పుకొచ్చారు. ఏప్రిల్ 22న పహల్గామ్‌లో ఉగ్రవాదులు.. అమాయకులను లక్ష్యంగా చేసుకున్నారని.. మతం ఆధారంగా వేరు చేసి.. మహిళల నుదిటిపై ఉన్న సిందూరాన్ని తుడిచేశారని.. దానికి ప్రతీకారంగానే మన దళాలు వాళ్లను మట్టిలో పాతిపెట్టేశారన్నారు. 140 కోట్ల మంది భారతీయుల హృదయాలను గాయపరిచారు.. అందుకే వాళ్లను ముక్కలు.. ముక్కలు చేశామని వెల్లడించారు. కేవలం 22 నిమిషాల్లోనే ఉగ్రవాదుల శిబిరాలు నాశనం అయినట్లు చెప్పారు. త్రివిధ దళాల దెబ్బకు పాకిస్థాన్ వెనక్కి తగ్గిందని తెలిపారు. ఇక అణు బాంబుల భయానికి భారతదేశం వెనుకాడదని మరోసారి మోడీ స్పష్టం చేశారు.'సిందూరం భగ్గుమంటే దాని ఫలితం ఎలా ఉంటుందో అందరూ చూశారు. ఏప్రిల్ 22న ఉగ్రదాడికి ప్రతిగా 22 నిమిషాల్లో ఉగ్రస్థావరాలను ధ్వంసం చేశాం. ఉగ్రమూకలను మట్టిలో కలిపేశాం. నా సిరల్లో రక్తం కాదు సిందూరం ప్రవహిస్తోంది. పాక్‌లోని రహీమ్ యార్ ఖాన్ ఎయిర్‌బేస్ ఐసీయూలో ఉంది. అణుబెదిరింపులకు భారత్ ఇక ఏమాత్రం భయపడదు. పాక్‌తో ఎలాంటి వాణిజ్యం, చర్చలు ఉండవు. చర్చల మాట అంటూ వస్తే.. అది పాక్ ఆక్రమిత కశ్మీర్ గురించే. ఉగ్రదాడి జరిగితే.. పాక్ ఆర్మీ, ఆర్థికవ్యవస్థ భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని మనం స్పష్టంచేశాం. మన దేశానికి న్యాయంగా చెందాల్సిన నీరు ఇక పాక్‌కు ప్రవహించదు. భారత ప్రజల జోలికివస్తే.. గట్టి గుణపాఠం తప్పదు' అని గట్టి హెచ్చరికలు చేశారు. భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా మార్చేందుకు మౌలిక సదుపాయాల కల్పన కోసం భారీ కృషి జరుగుతోంది. ఈ దిశగా గత 11 ఏళ్లుగా అవిశ్రాంతంగా పనిచేశాం. భారత రైలు నెట్‌వర్క్ ఆధునికీకరిస్తున్నాం. వేగం, పురోగతికి వందే భారత్, అమృత్ భారత్, నమో భారత్ రైళ్లు ప్రతీకలు అంటూ కేంద్ర ప్రభుత్వం చేపడుతోన్న అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రస్తావించారు. అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద పునర్నిర్మించిన దేశ్‌నోక్ స్టేషన్‌ను ప్రారంభించారు. అలాగే బికనేర్-ముంబయి ఎక్స్‌ప్రెస్ రైలుకు జెండా



ఊపారు. అనంతరం విద్యార్థులతో ముచ్చటించారు. అలాగే దేశ్‌నోక్‌లోని కర్ణిమాత ఆలయంలో పూజలు చేశారు. ఇక అమృత్ భారత్ స్టేషన్ పథకంలో భాగంగా 18 రాష్ట్రాల్లో అత్యాధునికంగా తీర్చిదిద్దిన 103 అమృత్ భారత్ స్టేషన్లను రాజస్థాన్ నుంచి వర్చువల్‌గా మోడీ ప్రారంభించారు. కొత్త స్టేషన్లను జాతికి అంకితమిచ్చారు. ఇందులో తెలంగాణలోని బేగంపేట, కరీంనగర్, వరంగల్ రైల్వేస్టేషన్లు ఉన్నాయి. ఏపీలోని సూళ్లూరుపేట అమృత్ భారత్ స్టేషన్‌ను కూడా ప్రారంభించారు.యూపీలో 19, గుజరాత్‌లో 18, మహారాష్ట్రలో 15, రాజస్థాన్‌లో 8 అమృత్ భారత్ స్టేషన్లను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్, కేంద్ర మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్, రాజస్థాన్ ముఖ్యమంత్రి భజన్‌లాల్ శర్మ పాల్గొన్నారు. అంతకుముందు బికనీర్‌లోని కర్ణిమాత ఆలయాన్ని ఆయన సందర్శించారు. అమ్మవారికి ప్రధాని మోదీ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మ వారి తీర్థ ప్రసాదాలను ఆలయ పూజారులు.. ప్రధాని మోదీకి అందజేశారు. అనంతరం బికనీర్ ఎయిర్ బేస్‌ను మోదీ సందర్శించారు. మరోవైపు బికనీర్ సమీపంలో పాలనా గ్రామంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రధాని మోదీ పాల్గొన్నారు. ఆపరేషన్ సిందూర్ అనంతరం తొలిసారిగా ప్రధాని మోదీ రాజస్థాన్‌లో పర్యటించారు. పహల్గాం ఉగ్రదాడి జరిగిన సరిగ్గా నెల రోజులకు ప్రధాని మోదీ రాజస్థాన్‌లోని బికనీర్ ఎయిర్ బేస్‌ను సందర్శించడం గమనార్హం.

# కేసీఆర్‌కు కవిత సంచలన లేఖ

**(మొదటి పేజి తరువాయి)**
పెట్టుకుంటారేమో అనే చర్చ మొదలైందన్నారు కవిత. తాను సఫర్ అయ్యాను కదా.. బహుశా అందుకని కావొచ్చు అని కవిత తన లేఖలో పేర్కొన్నారు. బీజేపీని ఇంకొంచెం టార్గెట్ చేయాల్సిందని కవిత తన అభిప్రాయాన్ని వ్యక్త పరిచారు.
కాంగ్రెస్‌పై గ్రాస్‌రూట్స్‌లో నమ్మకం పోయిందన్న కవిత.. బీజేపీ ఆల్టర్‌నేటివ్ అనే ఆలోచనను మన కేడర్ చెబుతోందన్నారు. 'ఎమ్మెల్సీ ఎన్నికల్లో మనం పోటీ చేయకుండా.. బీజేపీకి హెల్ప్ చేశామనే మెసేజ్ కాంగ్రెస్ బలంగా తీసుకెళ్లింది. కేసీఆర్ యాక్సెస్ దొరకడం లేదని, సెలెక్టివ్ యాక్సెస్ అని జడ్పీటీసీ, జడ్పీ చైర్మన్లు, ఎమ్మెల్యే స్థాయి నేతలు బాధపడుతున్నారు. అందరికి అందుబాటులో ఉండేలా ప్రయత్నించండి. వరంగల్ సభలో ఉద్యమ నేతలకు సరైన ప్రాధాన్యం దక్కలేదు. 2001 నుంచి మీతో ఉన్నవారికి మాట్లాడే అవకాశం ఇస్తే బావుండేది. పాత ఇన్‌చార్జ్‌లకే బాధ్యతలు ఇవ్వడం కూడా కేడర్‌కు నచ్చలేదు. స్థానిక ఎన్నికల్లో పోటీ చేయాలనుకుంటున్నవారికి.. నేరుగా పార్టీ ఆఫీసు నుంచే బీ ఫామ్స్ ఇవ్వాలి. వరంగల్ సభలో ఉర్దూలో మాట్లాడలేదు, వక్ఫ్ బిల్లుపై మాట్లాడలేదు. ఎస్సీ వర్గీకరణ, బీసీలకు 42 శాతం అంశాన్ని విస్మరించారు.' అని కవిత తన లేఖలో సంచలన అంశాలను ప్రస్తావించారు.
వాస్తవానికి కవిత అమెరికాకు వెళ్లడానికి ముందే కేసీఆర్‌కు లేఖ రాసినట్లు కాంగ్రెస్ నేత సామ రామ్ మోహన్ రెడ్డి ఆరోపించారు. ప్రెస్‌మీట్ పెట్టి మరీ ఈ అంశాన్ని హైలెట్ చేశారు. ఇప్పుడు ఆ లేఖ వ్యవహారం నిజమని తేలింది.



## కమీషన్ల నుంచి డైవర్షన్ కోసమే
# కాళేశ్వరం డ్రామా

**(మొదటి పేజి తరువాయి)**
రాష్ట్రం దివాళా తీసిందంటూనే దుబారా ఖర్చులు చేస్తున్నరు. వరంగల్ మహాసభ విజయవంతం కాగానే నోటీసుల డ్రామా మొదలుపెట్టారని మండిపడ్డారు. కాళేశ్వరం ఒక ఇంజినీరింగ్ మార్వెల్ అని సుప్రీంకోర్టు తేల్చి చెప్పింది. కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేస్తానంటూ.. బీఆర్ఎస్ హయాంలో కట్టిన అద్భుత కట్టడాలను అందగత్తెలకు చూపించారు. లక్షన్నర కోట్లు అప్పు చేసి రాష్ట్రంలో చేసిన అభివృద్ధి ఎక్కడ అని ప్రశ్నించారు. అందాల పోటీలు రేవంత్ రెడ్డికి, భట్టి విక్రమార్కకు మధ్య జరుగుతున్నట్టు ఉన్నాయి. మిస్ వరల్డ్ బ్యానర్ల మీద రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్క, జూపల్లి కృష్ణారావు ఫొటోలు చూశా.. వారిలో ఎవరు మిస్ వరల్డ్ పోటీదారులో అర్థం కాలేదంటూ ఎద్దేవా చేశారు. చార్మినార్ అగ్నిప్రమాదంపై రేవంత్ రెడ్డికి రివ్యూచేసే సమయం లేదా? అని ప్రశ్నించారు. హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో నిర్మల్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..కష్టంలో ఉన్న తల్లిలాంటి పార్టీని నమ్ముకొని ఉండే వారే నిజమైన కార్యకర్తలని కేటీఆర్ అన్నారు. అవకాశవాదులే సిగ్గులేకుండా పార్టీ మారుతారని విమర్శించారు. పార్టీ నుంచి పారిపోయిన వారి పేర్లు తీసుకొని వారిని పెద్దోళ్లను చేయొద్దన్నారు. పార్టీ కోసం కొట్లాడేవారికే అధిక ప్రాధాన్యత ఇస్తామని చెప్పారు. కాంగ్రెస్ కార్యకర్తలే రేవంత్ పాలనపై మండిపడుతున్నారని, ఇదేం పాలన అంటూ ఆ పార్టీ నాయకులే నిలదీస్తున్నారన్నారు. 'రాష్ట్రంలో కమిషన్ల పాలన కొనసాగుతున్నది. కమిషన్ల పనిలో కాంగ్రెస్ నేతలు బిజీగా ఉన్నారు. 30 శాతం కమిషన్ లేనిదే ఫైళు కదులుతలేవు. తమ ప్రభుత్వంలో ఫైల్‌లు కదలాలి అంటే మంత్రుల చెయ్యి తడపాల్సిందేనని కొండా సురేఖ చెప్పారు. మా ప్రభుత్వంలో మంత్రులు 30 శాతం కమిషన్ తీసుకుంటున్నారు ఇంకొక కాంగ్రెస్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి చెప్పారు. ఈ కమిషన్ల నుంచి దృష్టి మరల్చేందుకే కాళేశ్వరం కమిషన్ అంటూ విమర్శలు గుప్పించారు. రెండు లక్షల రుణమాఫీ ఎంతమందికి చేశారు?. రూ.50 వేల కోట్ల రుణమాఫీ చేస్తామని చెప్పి.. రూ.12 వేల కోట్ల రుణమాఫీ మాత్రమే చేశారు. రుణమాఫీ ఇచ్చింది పావు వంతే. రాష్ట్రంలో 500 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. రైతులను పట్టించుకునే పరిస్థితి రాష్ట్రంలో లేదు. బీఆర్ఎస్ హయాంలో ఎన్నో అభివృద్ధి పనులు చేశాం. ప్లలెలు, పట్టణాలు అభివృద్ధి పథంలో దూసుకుపోయాయి. బీఆర్ఎస్ హయాంలో రాష్ట్రంలోని ప్రతీ ఒక్కరికి లబ్ధి జరిగింది. కుర్చీని కాపాడుకోవడానికి రెవంత్ రెడ్డి ఢిల్లీకి మూటలు మోస్తున్నారు. రైతుల ఖాతాల్లో రైతు బంధు పైసలు పడ్తలేవు.. కానీ ఢిల్లీలో రాహుల్ గాంధీ ఖాతాలో మాత్రం నెల నెలా టకీ టకీమని పడుతున్నాయ్. కాంగ్రెస్, బీజేపీ ఇద్దరూ దొంగలే.. ఇద్దరినీ నమ్మొద్దు. అప్రమత్తంగా ఉండి.. ఇద్దరినీ ఎండగట్టాలి. తెలంగాణకు గుండె ధైర్యమైన గులాబీ జెండాను మల్లొక్కసారి మనమే ఎగురవేయాలి. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ తగిన బుద్ధి చెప్పాలి. ఎవరికి టికెట్ వచ్చినా ప్రతీ కార్యకర్త తనకే అవకాశం వచ్చినట్టుగా కొట్లాడాలి. మళ్లీ నిర్మల్ జిల్లాలో గులాబీ జెండా ఎగిరేవరకు పోరాడుదామని కేటీఆర్ అన్నారు.

## గ్రామీణులతో పవన్ కల్యాణ్
# మాటా మంతి

అమరావతి **మే22ప్రజావినికిడి,**ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ప్రజలతో నేరుగా మాట్లాడి, వారి సమస్యలు తెలుసుకునేందుకు ఒక వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. తన సినీ నేపథ్యానికి తగ్గట్టుగానే, వెండితెరను వేదికగా చేసుకుని ఆయన ప్రజలతో సంభాషించడం విశేషం. ఈ రకమైన కార్యక్రమం దేశంలోనే మొదటిదని చెబుతున్నారు
.ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గురువారం నాడు అమరావతిలోని మంగళగిరిలో ఉన్న తన అధికారిక నివాసం నుంచి శ్రీకాకుళం జిల్లా ప్రజలతో ముఖాముఖి నిర్వహించారు. 'మన ఊరు-మాట మంతి' పేరుతో చేపట్టిన ఈ కార్యక్రమాన్ని శ్రీకాకుళం జిల్లా టెక్కలిలోని ఒక సినిమా థియేటర్‌లో ప్రత్యక్ష ప్రసారం చేశారు. టెక్కలి మండలం రావివలస గ్రామానికి చెందిన ప్రజలు థియేటర్‌లో కూర్చుని తమ సమస్యలను పవన్ కళ్యాణ్‌కు నేరుగా వివరించారు.ఈ సందర్భంగా, పంచాయతీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో అమలవుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాల పురోగతి గురించి పవన్ కళ్యాణ్ ఆరా తీశారు. గ్రామస్థులు లేవనెత్తిన పలు సమస్యలను సావధానంగా విన్న ఆయన, వాటి తక్షణ పరిష్కారానికి అధికారులకు అక్కడికక్కడే ఆదేశాలు జారీ చేశారు. పవన్ కళ్యాణ్ ప్రస్తుతం పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, పర్యావరణం, అటవీ, శాస్త్ర సాంకేతిక శాఖల మంత్రిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న సంగతి తెలిసిందే.

# ఈడీ అన్ని హద్దులూ మీరుతోంది.

**(మొదటి పేజి తరువాయి)**
కేసు విచారణను వెకేషన్ తర్వాత చేపడతామని పేర్కొంది.మద్యం రవాణా, బార్ లైసెన్సుల మంజూరు, బాటిల్ తయారీ సంస్థలు మరియు డిస్టిలరీలతో కుమ్మక్కై నిధుల దుర్వినియోగం ద్వారా లెక్కల్లో చూపని నగదును ఆర్జించారన్న ఆరోపణలపై ఈడీ మార్చిలోనూ, గత వారంలోనూ తమిళనాడులోని ప్రభుత్వ మద్యం దుకాణాలపై దాడులు నిర్వహించింది. ఈ దాడుల సమయంలో అనేక మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకుని, వాటిలోని డేటాను క్లోన్ చేశారని సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ కోర్టు దృష్టికి తీసుకువచ్చారు.దీనిపై స్పందించిన ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం, "మీరు వ్యక్తులపై కేసులు నమోదు చేయవచ్చు... కానీ కార్పొరేషన్లపైన ఎలా చేస్తారు? మీ ఈడీ అన్ని హద్దులూ మీరుతోంది!" అంటూ తీవ్రంగా వ్యాఖ్యానించింది. ఈడీ చర్యలకు అనుమతిస్తూ మద్రాస్ హైకోర్టు ఏప్రిల్ 23న ఇచ్చిన ఉత్తర్వులను సవాలు చేస్తూ డీఎంకే నేతృత్వంలోని తమిళనాడు ప్రభుత్వం, రాష్ట్ర మార్కెటింగ్ కార్పొరేషన్ (టాస్మాక్) సుప్రీంకోర్టును ఆశ్రయించాయి.సుప్రీంకోర్టు తాజా ఆదేశాలను డీఎంకే స్వాగతించింది. రాష్ట్ర ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేసేందుకు బీజేపీ చేస్తున్న ప్రయత్నాలకు ఇది గట్టి దెబ్బ అని డీఎంకే నేత ఆర్ఎస్ భారతి వ్యాఖ్యానించారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రతిపక్ష నేతలు, పార్టీలను లక్ష్యంగా చేసుకునేందుకు కేంద్ర ఏజెన్సీలను దుర్వినియోగం చేస్తోందని వస్తున్న ఆరోపణల నేపథ్యంలో ఈ పరిణామం ప్రాధాన్యత సంతరించుకుంది. వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఈ ఆరోపణలు, దర్యాప్తులు రాజకీయంగా మరింత వేడిని రాజేస్తున్నాయి.

# తెలుగు రాష్ట్రాలకు నీటి విడుదల

న్యూఢిల్లీ**మే22ప్రజావినికిడి,**
వేసవి దృష్ట్యా పెరుగుతున్న నీటి అవసరాలను పరిగణలోకి తీసుకుని, తెలుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, తెలంగాణలకు కృష్ణా జలాలను విడుదల చేయడానికి కృష్ణా నదీ యాజమాన్య బోర్డు (కేఆర్ఎంబీ) నిర్ణయం తీసుకుంది. శ్రీశైలం, నాగార్జున సాగర్ ప్రాజెక్టుల నుంచి నీటిని విడుదల చేయాలని ఆదేశిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.వేసవి తాగునీటి అవసరాల కోసం ఆంధ్రప్రదేశ్‌కు 4 టీఎంసీలు, తెలంగాణ రాష్ట్రానికి 10.26 టీఎంసీల నీటిని విడుదల చేయనున్నట్లు కేఆర్ఎంబీ ఉత్తర్వుల్లో పేర్కొంది. ఈ నీటి వినియోగానికి సంబంధించి ప్రాజెక్టులలో నీటిమట్టాలపై కూడా బోర్డు స్పష్టతనిచ్చింది. శ్రీశైలం జలాశయంలో 800 అడుగుల వరకు, నాగార్జున సాగర్ ప్రాజెక్టులో 505 అడుగుల వరకు నీటిని వాడుకోవడానికి అనుమతించింది.ఆంధ్రప్రదేశ్ అవసరాల కోసం నాగార్జున సాగర్ కుడి కాల్వ ద్వారా రోజుకు 5,500 క్యూసెక్కుల నీటిని విడుదల చేయాలని కేఆర్ఎంబీ తన ఆదేశాల్లో పేర్కొంది. ఈ నీటి విడుదలతో వేసవిలో తాగునీటి సమస్య కొంతమేర తీరుతుందని భావిస్తున్నారు. శ్రీశైలం ప్రాజెక్టులో నీటి నిల్వ విషయంలో కూడా బోర్డు కీలకమైన సూచన చేసింది. జులై నెలాఖరు వరకు శ్రీశైలం జలాశయంలో కనీసం 800 అడుగుల నీటిమట్టాన్ని కొనసాగించాలని తమ ఉత్తర్వుల్లో స్పష్టంగా తెలిపింది. ఈ నిర్ణయాలు తక్షణమే అమల్లోకి వస్తాయని బోర్డు వర్గాలు వెల్లడించాయి.

# రాజీవ్ యువ వికాసానికి నోడల్ అధికారి

**(మొదటి పేజి తరువాయి)**



గురువారం హైదరాబాద్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల స మితి సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విద్యాబుద్ధులు నేర్చిన మానవ వనరులు ఖాళీగా ఉండటం వల్ల లాభం కంటే, సమాజానికి నష్టమే ఎక్కువగా ఉం టుందని, ఆ నష్టం జరగకుండా ఉండాలని వారి మేధస్సును ఉత్పత్తి రంగంలో వినియోగించి జిడిపికి పెద్ద ఎత్తున ఉపయోగం ఉండేలా రాజీవ్ యువ వికాస పథకం తీసుకువచ్చామని వివరించారు. ఐదు ల క్షల మంది యువతకు 9 వేల కోట్ల రూపాయలు సాయం చేసే పథకం దేశ చరిత్రలో ఏ రాష్ట్రం కూడా తీసుకురాలేదన్నారు. పె ద్ద ఎత్తున తీసుకువస్తున్న ఈ పథకాన్ని మంచి మనసుతో బ్యాంకర్లు ముందుకు తీ సుకువెళ్లాలని కోరారు. రాజీవ్ యువ వి కాస పథకానికి రాష్ట్ర ప్రభుత్వం 6,250 కోట్ల రూపాయలు సబ్సిడీ రూ పేణా ఇస్తున్నదని తెలిపారు.'గతంలో యువతకు స్వ యం ఉపాధి కింద రుణాలు ఇచ్చే సమయంలో 70 శాతం రుణం, 30 శాతం స బ్సిడీ ఉండేదని, ఇప్పుడు ఇది రివర్స్‌గా ఉందన్న విషయాన్ని బ్యాంకర్లు గ్రహించాలన్నారు.8 లక్షల కోట్ల రూపాయల పైబడి లక్ష్యంగా పెట్టుకున్న వార్షిక రుణ ప్రణాళికలో రాజీవ్ యువ వికాస పథకం కోసం బ్యాంకర్లు 0.2 శాతం మాత్రమే వెచ్చించా ల్సి ఉంటుందన్నారు. చదువుకునే ప్రతి విద్యార్థికి ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇచ్చి ప్ర జా ప్రభుత్వం బాగా చదివిస్తోందని తెలిపా రు. తద్వారా విద్యలో నైపుణ్యం కలిగిన యువత ఒకవైపు ప్రభుత్వ ఉద్యోగ అవకాశాలు పొందుతున్నారని చెప్పారు. ఉద్యోగ అవకాశాలు రాని వారి మేధస్సును కూడా ఈ సమాజానికి వాడాలని వారి మేధస్సు ను వ్యాపారంలో కానీ చేసుకుంటూ రాష్ట్ర స్థాయి నోడల్ అధికారి పర్యవేక్షించాలని సూచించారు. రాష్ట్రంలో మానవ వనరులను అభివృద్ధి చేయడానికి ప్రజా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి ముందుకు వెళుతున్నదని చెప్పారు. ఇందుకోసం రాష్ట్రంలో స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేయడంతో పాటు ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లను ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. విద్య పైన పెద్ద ఎత్తున దృష్టి సారించి స్కూల్ నుంచి యూనివర్సిటీ వరకు ప్రొఫెషనల్ కాలేజీల్లో చదివే ప్రతి విద్యార్థికి ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇస్తూ విద్యావంతులైన మానవ వనరులను పెద్ద ఎత్తున ఈ సమాజానికి ఇవ్వడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నదని వెల్లడించారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న తెలంగాణ రాష్ట్రం వైపు దేశం మొత్తం చూస్తున్నదన్నారు. అభివృద్ధికి కావలసిన ఇంఫ్రాస్ట్రక్చర్ను రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్నదని చెప్పారు.వ్యవసాయానికి అత్యంత ప్రాధాన్యత : ప్రజా ప్రభుత్వం వ్యవసాయానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నదని ఇందులోనూ ఉద్యానవన పంటలకు ప్రాధాన్యత ఇస్తూ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్రానికి కూడా డ్రీమ్ ప్రాజెక్ట్ అయిన ఆయిల్ ఫామ్ సాగును ప్రోత్సహిస్తున్నామని చెప్పారు. ఆయిల్ ఫామ్ పంటలకు రుణాలు ఇచ్చే విషయంలో బ్యాంకులో ఉదారంగా వ్యవహరించాలని కోరారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారంగా రెండు లక్షల రుణాలు ఉన్న రైతులందరికీ ఏకకాలంలో 21 వేల కోట్ల రూపాయలను బ్యాంకుల్లో జమ చేశామని గుర్తు చేశారు. పెట్టుబడి సహాయంగా రైతులకు రైతు భరోసా అందిస్తున్నామని రైతు బీమా ప్రీమియం డబ్బులను కూడా ప్రభుత్వమే చెల్లిస్తున్నదని తెలిపారు.







# భారతీయ రైల్వేలో సరికొత్త అధ్యాయానికి నాంది

## కేంద్ర భారీ ఉక్కు పరిశ్రమల శాఖ మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ



**వరంగల్/మే22ప్రజావినికిడి,**భారతీయ రైల్వే ప్రయాణ ప్రమాణాలలో సరికొత్త అధ్యాయానికి నాంది అని కేంద్ర భారీ ఉక్కు పరిశ్రమల శాఖ మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ అన్నారు. దేశ వ్యాప్తంగా ఆధునికరించిన 103 రైల్వే స్టేషన్లను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గురువారం రాజస్థాన్ లోని బికినీర్ నుండి వర్చువల్ గా ప్రారంభించారు. అందులో భాగంగా వరంగల్ రైల్వే స్టేషన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో కేంద్ర భారీ ఉక్కు పరిశ్రమల శాఖ మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ, రాష్ట్ర రెవిన్యూ హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వారి వెంట రాష్ట్ర శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ ,ఎంపీలు డీకే అరుణ, ఈటల రాజేందర్, కడియం కావ్య, నగర మేయర్ గుండు సుధారాణి, ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య, ఎమ్మెల్యే లు కేఆర్ నాగరాజు, నాయిని రాజేందర్ రెడ్డి, రేవూరి ప్రకాశ్ రెడ్డి, యశస్విని రెడ్డి, కుడా ఛైర్మెన్ ఇనుగాల వెంకట్రాం రెడ్డి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా, బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే, రైల్వే అధికారులు తదితరులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా అమృత్ భారత్ అంశంపై విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విజేతలకు మంత్రుల చేతుల మీదుగా జ్ఞాపికలు ప్రశంస పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి భూపతి వర్మ శ్రీనివాస్ రాజు మాట్లాతూ పార్టీలకతీతంగా అభివృద్ధి లక్ష్యంగా పని చేయాలని అన్నారు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానతో అమృత్ భారత్ పథకంలో వరంగల్ స్టేషన్ అభివృద్ధి చేయడం జరిగిందని అన్నారు. భారత ప్రధానిగా నరేంద్ర మోడీ బాధ్యత స్వీకరించినప్పటి నుంచి ఇతర దేశాలతో పోటీపడే విధంగా పెద్ద ఎత్తున అమృత్ భారత్ స్కీం ద్వారా అంతర్జాతీయ ప్రమాణాలతో సౌకర్యాలు ఏర్పాటు చేయుటకు భారత ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పారు. రాబోయే రోజుల్లో బుల్లెట్ రైలు కూడా తీసుకురావడానికి భారత్ ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. 2014 కంటే ముందు రైల్వేల నిర్మాణం చూసినట్లయితే ప్రస్తుతం 5300 కోట్లు కేటాయించి, రైల్వేలను ఆధునీకరించామని అందుకు ప్రతి ఒక్కరూ అభినందించదగిన విషయమని అన్నారు. భారతదేశంలోని 1300 రైల్వే స్టేషన్ లను లక్ష కోట్లతో అభివృద్ధి చేయాలనే లక్ష్యంగా కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 40 రైల్వే స్టేషన్లు ఉన్నాయని ప్రస్తుతం మూడు రైల్వేస్టేషన్లో ప్రారంభించుటకు శ్రీకారం చుట్టిందని మిగతా రైల్వే స్టేషన్లను త్వరలో ప్రారంభించుటకు సిద్ధంగా ఉన్నామని అన్నారు. కాజీపేట రైల్వే స్టేషన్ ను ఆధునీకరణలో భాగంగా పాతిక కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని అన్నారు. కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేశామని, వరంగల్లో ట్రైబల్ యూనివర్సిటీని ఏర్పాటు చేయడం జరిగిందని, అత్యధిక హంగులతో రానున్న 30 సంవత్సరాలలో రైల్వేలను ఆధునికరించే విధానంలో వృద్ధులకు వికలాంగులకు టాయిలెట్స్ వెయిటింగ్ రూమ్స్ ఎస్కులేటర్స్ తదితర ఇన్ఫ్రాస్ట్రక్చర్స్ ఏర్పాటు చేయుటకు అమృత్ భారత్ స్కీమ్లో ఉన్న నిర్మాణం చేపట్టడం జరిగిందని అన్నారు.

**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున అభినందనలు**

అమృత్ భారత్ స్టేషన్ పథకంలో భాగంగా తెలంగాణ రాష్ట్రంలోని మూడు రైల్వే స్టేషన్లను ఆధునికీకరించడం జరిగిందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. అందులో వరంగల్ రైల్వే స్టేషన్ ఉందన్నారు. రాష్ట్రం లోని మూడు రైల్వే స్టేషన్ లను ప్రారంభిస్తున్నందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున అభినందనలు, కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రపంచంలోనే హైదరాబాద్ ఎలా అయితే అభివృద్ధి చెందిందో ఆ విధంగానే వరంగల్ నగరం కూడా అభివృద్ధి సాధించాలని అన్నారు. వరంగల్ చాలా ముఖ్యమైన నగరమని అన్నారు. ప్రధానంగా ఉత్తర భారత దేశానికి, ఉత్తర దక్షిణ ప్రాంతాలకు కాజీపేట రైల్వే స్టేషన్ జంక్షన్ పాయింట్ అని, డివిజన్ గా ప్రకటించాల్సిన అవసరం ఉందని మంత్రి అన్నారు. హైదరాబాద్ మెట్రో రైల్ మొదటి దశలో కొంత భాగాన్ని ఏర్పాటు చేసుకోవడం జరిగిందని, రెండవ దశలో 76 కిలోమీటర్ల విస్తరణను 24500 కోట్లతో ప్రతిపాదనలు కేంద్ర ప్రభుత్వం వద్ద పెండింగ్లో ఉన్న ప్రతిపాదనలు త్వరగా ఆమోదించాలని చేయాలని కోరారు.మహానగారానికి రీజినల్ రింగ్ రోడ్ ఏర్పాటు చేసుకుంటున్నామని దానికి సమాంతరంగా రైల్వే లైన్ ను కూడా ఏర్పాటు చేయాలని మంత్రి కోరారు. వికారాబాద్- కృష్ణా రైల్వే లైన్, కల్వకుర్తి మాచర్ల , డోర్నకల్ గద్వాల్ కొత్త రైల్వే రైల్వే లైన్లతోపాటు హైదరాబాద్ మహానగరానికి మెట్రో రైలు, ఆర్ ఆర్ ఆర్ కు సమాంతరంగా రైల్వే లైన్లు ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం తప్పకుండా సహకరిస్తుందని, రాష్ట్ర ప్రభుత్వం తరపున కృతజ్ఞతలు తెలిపారు. దీనికి తోడుగా ఇంకను నిర్మాణంలో వివిధ దశల్లో ఉన్న 37 రైల్వే స్టేషన్లను త్వరలో పూర్తి చేసి త్వరలో అందుబాటులో తీసుకొస్తున్నందుకు ప్రధానమంత్రి మోడీ, కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర ప్రభుత్వం తరపున కృతజ్ఞతలు తెలిపారు.

### కాకతీయుల కళా వైభవం ఉట్టిపడేలా వరంగల్ రైల్వే స్టేషన్

భారత్ స్టేషన్ పథకం కింద 25.41 కోట్ల రూపాయల వ్యయంతో తక్కువ కాలంలో కాకతీయ కళావైభవం ఉట్టిపడేలా తీర్చిదిద్దిన వరంగల్ రైల్వే స్టేషన్ ను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేతుల మీదుగా వర్చువల్ విధానంలో ప్రారంభించుకోవడం సంతోషదాయకమని శాసనమండలి ఉపాసభాపతి బండ ప్రకాష్ అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 40 రైల్వే స్టేషన్లకు మాత్రమే పునరుద్ధరణ చేయడం జరిగిందని తెలిపారు. మిగిలిన వన్నీ స్టేషన్లలో అమృత్ భారత్ పథకం కింద అభివృద్ధి చేయాలని కోరారు. వరంగల్ రైల్వే స్టేషన్ వద్ద ఉన్న గుడ్ షెడ్ను విస్తరించాలని దీనితో పాటుగా కాజిపేట్ రైల్వే స్టేషన్ లో కూడా వుడ్ షీట్ ఏర్పాటు చేయాలని, కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ మంజూరు చేయాలని కోరారు.

### అభివృద్ధి సమపాళ్లలో జరుగుతుంది

కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో అన్ని రాష్ట్రాల్లో అభివృద్ధి సమపాళ్లలో జరుగుతుందని పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ అన్నారు. 425 కోట్ల రూపాయల వ్యయంతో చర్లపల్లి తర్మినల్ను అత్యాధునికంగా నిర్మించడం జరిగిందన్నారు.

### బస్టాండ్, రైల్వే స్టేషన్ ఏర్పాటు చేయాలి

కాకతీయుల కళలు ప్రతిబింబించేలా వరంగల్ రైల్వే స్టేషన్ నిర్మాణం చేయడం అభినందనీయమని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. అమృత్ భారత్ పథకం కింద ఖాజిపేట రైల్వే స్టేషన్ పునరుద్ధరణ పనులు కొనసాగుతున్నాయని, త్వరలో ప్రారంభించు కుంటామన్నారు. కాజిపేట్ రైల్వే డివిజన్, ఆర్ ఓ బి ఏర్పాటు చేయాలని, రైల్వే శాఖ ద్వారా కాజిపేట బస్ స్టేషన్, రైల్వే స్టేషన్ ఏర్పాటు చేయాలని కోరారు.

### రైల్వే స్టేషన్ లో మౌలిక సదుపాయాలు

అమృత్ భారత్ స్కీమ్ కింద దేశవ్యాప్తంగా పునరుద్ధరణ చేసిన 103 రైల్వే స్టేషన్లలోమౌలిక సదుపాయాలు ప్రణాళికవు సకల సౌకర్యాలు కల్పించి ప్రధానమంత్రి చేతుల మీదుగా వర్చువల్ గా ప్రారంభించుకొని దేశానికి అంకితం చేయడం జరిగిందని పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణ అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఈ పథకం కింద 40 రైల్వేస్టేషన్లో పునరుద్ధరణ చేసి అందులో పూర్తయిన మూడు స్టేషన్లు ప్రారంభించుకోవడం అభినందనీయం అన్నారు. శాసనమండలి సభ్యులు బసవరాజు సారయ్య మాట్లాడుతూ రైల్వే స్టేషన్లో విమానాశ్రయం తరహాలో ప్రయాణికులకు అత్యాధునిక వసతులు కల్పించారని, కాకతీయ కళలు, గ్రామీణ ప్రాంతాలకు అద్దం పట్టేలా నిర్మించారన్నారు.

## రాష్ట్రంలో రైల్వే అభివృద్ధికి సహకరించండి

**హైదరాబాద్ మెట్రో ఫేజ్-2 అనుమతించి, నిధులు కేటాయించాలి**

**ఆర్. ఆర్. ఆర్ కు సమాంతరంగా రైల్వే లైన్ నిర్మించాలి**

**కేంద్ర ప్రభుత్వానికి రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి విజ్ఞప్తి**



ప్రజావినికిడి,(హైదరాబాద్):

తెలంగాణ రాష్ట్రంలో పరుగులు పెడుతున్న అభివృద్ధికి అనుగుణంగా రైల్వే వ్యవస్థ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం సంపూర్ణంగా సహకరించాలని రాష్ట్రం రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అమృత్ భారత్ స్టేషన్ పథకంలో భాగంగా పునరాభివృద్ధి చెందిన వరంగల్ రైల్వే స్టేషన్ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చేతుల మీదుగా "వీడియో కాన్ఫరెన్సింగ్ మాధ్యమం" ద్వారా ప్రారంభమైన కార్యక్రమంలో రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమృత్ పథకం ద్వారా తెలంగాణలోని మూడు రైల్వే స్టేషన్లను ఎంపిక చేసి ఈ రోజు వరంగల్ రైల్వే స్టేషన్ ను దేశంలోని 103 రైల్వే స్టేషన్ల తో పాటు వర్చువల్ గా ప్రారంభిస్తున్న ప్రధాన మంత్రి మోదీకి అభినందనలు తెలియజేస్తున్నాను. ప్రపంచంలోని ముఖ్య నగరాలకు ధీటుగా హైదరాబాద్ మహానగరం అభివృద్ధి చెందుతుంది. వరంగల్ జిల్లాను కూడా అలా అభివృద్ధి చేయాలన్నదే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఇటు సౌత్ సెంట్రల్ రైల్వేకి, అటు నార్త్ సెంట్రల్ రైల్వేకి మధ్యగా ఉన్న కాజీపేట రైల్వే స్టేషన్ ను డివిజన్ గా ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు. రూ.24,500 కోట్ల వ్యయంతో 76 కిలోమీటర్ల పరిధిలో రెండో విడత హైదరాబాద్ మెట్రో నిర్మాణ పనులను చేపట్టేందుకు వీలైనంత త్వరగా అనుమతులతో పాటు నిధులను విడుదల చేయాలని కోరారు. రీజనల్ రింగ్ రోడ్కు సమాంతరంగా రైల్వేలైన్ మంజూరు చేయాలని కోరారు. వికారాబాద్ – కృష్ణా మధ్య రైల్వేలైన్, కల్వకుర్తి – మాచర్ల రైలు మార్గాన్ని మంజూరు చేయాలని డోర్నకల్ మిర్యాలగూడ (పాపటపల్లి– జాన్ పహాడ్),డోర్నకల్ – గద్వాల ప్రతిపాదిత రైలు మార్గాలను పున:పరిశీలించాలని కోరారు.

# శబాష్.. రెండు సంవత్సరాల తర్వాత కూల్చివేతలు..

**మీ నిర్లక్ష్యపు డ్యూటీ కి జీతాలు దండగా.?**

**సీతాఫలమండి లో అక్రమ నిర్మాణాలు కూల్చివేసిన అధికారులు..**

**టౌన్ ప్లానింగ్ అధికారుల తీరుపై ప్రజల అభినదనలు..**

**గత అవినీతి అధికారుల పాపానికి నేడు ప్రక్షాళన..**



ప్రజావినికిడి,(సికింద్రాబాద్):

సికింద్రాబాద్ సర్కిల్ పరిధిలోని సీతాఫల్ మండి బిట్టు బార్ పక్కన నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్న రెండు అక్రమ నిర్మాణాలను సికింద్రాబాద్ సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులు కూల్చివేశారు.సర్కిల్ కమిషనర్,డిప్యూటీ కమిషనర్ ఆదేశాల మేరకు కూల్చివేతలు చేపట్టినట్లు టౌన్ ప్లానింగ్ ఏసీపీ బాల శ్రీనివాసరావు తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా ఎవరు నిర్మాణాలు చేపట్టవద్దని హెచ్చరించారు.అలా కాదని నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపడితే చట్టపరంగా చర్యలు తప్పవని హెచ్చరించారు.ఎక్కడ అయిన అక్రమ నిర్మాణాలు చేపడితే జీహెచ్ఎంసి టౌన్ ప్లానింగ్ అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. కూల్చివేతలలో న్యాక్ ఇంజినీర్ ప్రకాష్,చైన్ మెన్ ఆంజనేయులు, నాగయ్య,రాజు తదితరులు పాల్గొన్నారు.

**టౌన్ ప్లానింగ్ అధికారుల తీరుపై ప్రజల ఆగ్రహం**

సికింద్రాబాద్ టౌన్ ప్లానింగ్ అధికారులు వ్యవహరిస్తున్న తీరుపై స్థానిక ప్రజలు మండిపడుతున్నారు. వార్తాపత్రికలలో వచ్చిన అక్రమ నిర్మాణాల కథనాలపై అధికారులు స్పందించకుండా కాలయాపన చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఎప్పుడో రెండు సంవత్సరాల క్రితం నిర్మించి ఆగిపోయిన అక్రమ నిర్మాణాలపై ఇప్పుడు చర్యలు తీసుకోవడం ఏంటని ప్రశ్నిస్తున్నారు. మెట్టుగూడ డివిజన్ పరిధిలోని విజయపురి కాలనీ మెడ్ ప్లస్ ఎదురుగా లక్కీ మేన్స్ సెలూన్ పైన నిబంధనలకు విరుద్ధంగా పాత నిర్మాణం పైన రెండు అంతస్థుల నూతన నిర్మాణంకి సంబంధించి పలు దినపత్రికలో వార్తా కథనాలు ప్రచురితమైన వాటిపై టౌన్ ప్లానింగ్ అధికారులు చర్యలు ఎందుకు తీసుకోవడం లేదో సమాధానం



చెప్పాలన్నారు. అంతే కాకుండా లాలాపేట కమాన్ కి ఆనుకొని జి ప్లస్ 2 అనుమతి తీసుకొని స్టిల్ట్ ప్లేస్ లో షట్లర్ నిర్మాణం,ఆపై అదనంగా రెండు అంతస్థుల అక్రమ నిర్మాణం నిర్మిస్తున్న అధికారులు ఇప్పటి వరకు ఆ అక్రమ నిర్మాణంపై చర్యలు తీసుకోకపోవడం వెనుక పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. అధికారులు తక్షణమే స్పందించి వార్తాపత్రికలలో వచ్చిన అక్రమ నిర్మాణాల కథనాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.





# ఘనంగా ప్రీతం రెడ్డి జన్మదిన వేడుకలు..





**ప్రజావినికిడి,(నాగోల్):**
గురువారం రోజు నాగోల్ డివిజన్ ఎగ్గే మల్లేశం ఫంక్షన్ హాల్ లో బిజెపి నాయకురాలు పద్మ రెడ్డి కుమారుడు ప్రీతం రెడ్డి జన్మదిన వేడుక సందర్భంగా ఐ ప్రైమ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఆద్వర్యంలో రక్త ధన శిబిరం అదేవిధంగా ఉచిత కంటి పరీక్ష, వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ నాయికోటి పవన్ కుమార్ స్థానిక కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్ పాల్గొన్నారు. అనంతరం వారు వైద్య పరీక్షలు చేయించుకున్నారు. అలాగే పుట్టిన రోజు సందర్భంగా మంచి సేవ కార్యక్రమం ఏర్పాటు చేసినందుకు ప్రీతం రెడ్డి కి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రీతం రెడ్డి జన్మదిన వేడుకల కు ఎల్బీనగర్ నియోజకవర్గం బిజెపి కార్పొరేటర్లు మహిళ నాయకురాళ్లు నందికొండ గీతారెడ్డి, నూకల పద్మా రెడ్డి,అశోక్,మైనం రాజేష్,రావుల శ్రీనివాస్,చారి,ప్రజా ప్రతినిధులు హాజరై ప్రీతం రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యువత భారీఎత్తున హాజరై ఈ జన్మదినం వేడుకను పెద్ద ఎత్తున జరుపుకున్నారు.



# షాద్ నగర్ పట్టణంలో శ్రీ వీర హనుమాన్ శోభాయాత్ర విజయవంతం

### హిందూ ధర్మాన్ని కాపాడుకుందాం -భజరంగ్ దళ్ రాష్ట్ర అధ్యక్షులు సుభాష్ చంద్ర బోస్.

### ప్రతి హిందువులో హనుమంతుని యొక్క గొప్పశక్తి ఉంది అది ధర్మ రక్షణ కోసం వినియోగించండి..

### హనుమాన్ శోభాయాత్ర కు వేలాదిగా తరలివచ్చిన హిందూ బంధువులు..





**ప్రజావినికిడి,(షాద్ నగర్):**వీర హనుమాన్ శోభాయాత్ర పేరుతో బజరంగ్ దళ్ %do% విహెచ్పి ఆధ్వర్యంలో గురువారంరోజు షాద్‌నగర్ పట్టణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమం ఘన విజయం సాధించింది. వేలాదిగా హిందూ బంధువులు ఈ శోభాయాత్రలో పాల్గొని పట్టణాన్ని “జై శ్రీరాం”, “బజరంగ్ బలి కీ జై” నినాదాలతో మార్మోగించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యాతిదులుగా బంజరంగ్ రాష్ట్ర అధ్యక్షులు సుభాష్ చంద్రబోస్ వీఎచ్పీ నాయకులు బండారి రమేష్ బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి,అందె బాబయ్య,మాజీ మున్సిపల్ చైర్మన్ కొందుటి నరేందర్ డాక్టర్ రాచప్ప తదితరులు హాజరయ్యారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బజరంగ్ దళ్ రాష్ట్ర అధ్యక్షులు సుభాష్ చంద్ర బోస్ వీఎచ్పీ నాయకులు బండారి రమేష్ మాట్లాడుతూ హనుమంతుడు భక్తితో పాటు బలానికి, ధైర్యానికి ప్రతిరూపం. యువత హనుమంతుని స్ఫూర్తిగా తీసుకొని హిందూ సమాజాన్ని, దేశాన్ని కాపాడేందుకు ముందుకు రావాలి. హనుమంతుడు శ్రీరాముని కోసం లంకదహనం చేశాడు, మనం కూడా ధర్మ పరిరక్షణ కోసం ధైర్యంగా నిలబడాలి. దేశంలో హిందువులు ప్రమాదంలోకి నెట్టబడుతున్నారు హిందూ సమాజం ఇట్టి విషయాన్ని గమనించాలి ఈరోజు దేశంలో ప్రతి గ్రామంలో హనుమంతుడి గుడులు ఉన్నాయి కానీ పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో దాదాపు 8000 గ్రామంలో హనుమంతుని గుడులను మాయం చేయటం జరిగింది హిందూ సమాజం త్వరగా మేల్కోవాల్సిన సమయం ఆసన్నం అయినది “ హనుమంతుడిని ఆరాధించటం అంటే మనలో భయాన్ని తొలగించి ధైర్యాన్ని పెంపొందించటం. వీహెచ్పీ నేత బండారి రమేష్ మాట్లాడుతూ “హనుమంతుడు అనేది శక్తికి మారుపేరు. ఆయన్ని మనం ఆలయాల్లో చూసే దేవుడిగా కాక, మన జీవితాల్లో ఆశయంగా తీసుకోవాలి. యువత హనుమంతుడిని ఆదర్శంగా తీసుకొని హిందూ సమాజాన్ని రక్షించేందుకు సిద్ధంగా ఉండాలి.”బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి,అందే బాబయ్య మాట్లాడుతూ, “హనుమంతుడు రాముని ఆజ్ఞకు లోబడి లక్ష్యాన్ని సాధించిన యోధుడు. నేడు యువతలో ఆ నిబద్ధత,ఆ దృఢ సంకల్పం అవసరం. దేశానికి నిజమైన సేవ చేయాలంటే హనుమంతుడిని స్ఫూర్తిగా తీసుకోవాలి. సామాజిక న్యాయం, ధర్మ పరిరక్షణ ఇవే ఇప్పుడు యువత ధ్యేయాలుగా మారాలి. ఆర్య వైశ్య సంఘం మలిపెద్ది శ్రీనివాస్ వారు ప్రసాద కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో బజరంగ్ దళ్ విహెచ్పి జిల్లా సురక్ష ప్రముఖ్ ప్యాట వంశీ ప్రఖండ సంయోజక్ రోళ్ల గిరివి హెచ్ పి హన్మంత్ రెడ్డిపట్టణ సంయోజక్ వినయ్ కుమార్ పట్టణ కార్యదర్శి వాద్యాల హృషీకేశ్ పట్టణ కోశాధికారి దిలీప్ రెడ్డి హిందూవాహిని పట్టణ అధ్యక్షులు రాఘవేందర్ కో కన్వీనర్ ఉడుత అజయ్,నాగిళ్ల ప్రభాకర్ వెంకటేష్ గుప్తా ప్రశాంత్ ముదిరాజ్ గిరి చెట్ల వెంకటేష్ మాల్చాలం మురళి వంశీ కృష్ణ హరిభూషణ్ కాసోజు శివ ప్రశాంత్ మనోహర్ సాయి తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్-2 అభ్యర్థుల ధ్రువపత్రాల పరిశీలన షెడ్యూల్ విడుదల చేసిన తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్

హైదరాబాద్,**మే22ప్రజావినికిడి,**
గ్రూప్-2 అభ్యర్థుల ధ్రువపత్రాల పరిశీలనకు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ షెడ్యూల్‌ను ఖరారు చేసింది. ఈ నెల 29 నుంచి జూన్ 10 వరకు ధ్రువపత్రాలను పరిశీలించనున్నట్లు వెల్లడించింది. షెడ్యూల్ ప్రకారం ఉదయం 10.30గంటల నుంచి మధ్యాహ్నం 1.30గంటల వరకు; అలాగే.. మధ్యాహ్నం 2గంటల నుంచి సాయంత్రం 5.30గంటల వరకు నాంపల్లిలోని పబ్లిక్ గార్డెన్స్‌లో సురవరం ప్రతాప్ రెడ్డి తెలుగు యూనివర్సిటీ లో సర్టిఫికెట్ల వెరిఫికేషన్ చేపట్టనున్నట్లు పేర్కొంది. ఎంపికైన అభ్యర్థుల హాల్‌టికెట్ నంబర్లతో పాటు వెరిఫికేషన్ కొరకు ఏయే




సర్టిఫికెట్లు తీసుకొని వెళ్లాలో ప్రత్యేక జాబితాను విడుదల చేసింది. ధ్రువపత్రాల పరిశీలనకు ఎంపికైన అభ్యర్థుల జాబితాను వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచినట్టు టీజీపీఎస్సీ తెలిపింది. ధ్రువపత్రాల పరిశీలనకు హాజరయ్యే అభ్యర్థులు ఒరిజినల్ ధ్రువీకరణ పత్రాలతో పాటు ఒక సెట్ స్వయంగా సంతకం చేసిన ఫొటో కాపీలు తీసుకురావాలని సూచించింది. హాజరు కాలేని అభ్యర్థులు, వెబ్ ఆప్షన్స్ సరిగా నమోదు చేయని వారిని అనర్హులుగా ప్రకటించి.. ఖాళీలు మిగిలిన సందర్భంలో అవసరమైతే అదనంగా ఇతర అభ్యర్థులను ధ్రువపత్రాల పరిశీలనకు పిలుస్తామని టీజీపీఎస్సీ పేర్కొంది.

# పేదలకు ఒక న్యాయం పెద్దలకు ఒక న్యాయమా?

## ఫాతిమా కాలేజీపై చర్యలేవి?

### బిజెపి రజక సెల్ రాష్ట్ర కన్వీనర్ ఎం.రాజేశ్వరి..



**ప్రజావినికిడి,(మెట్టుగూడ):**హైదరాబాద్ లోని సల్కం చెరువులో 40% ఆక్రమించి అక్రమంగా నిర్మించిన ఒవైసీ కి చెందిన ఫాతిమా మహిళా కాలేజీని ఎందుకు కూల్చడం లేదని బిజెపి రజక సెల్ రాష్ట్ర కన్వీనర్ మల్లేశ్వరపు రాజేశ్వరి ప్రశ్నించారు. మెట్టుగూడలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ హైడ్రా పేరిట నిరుపేదలకు ఇళ్లను కూల్చి నిలువ నీడ లేకుండా చేసిన ప్రభుత్వం ఫాతిమా కాలేజీ విషయంలో ఎందుకు స్పందించడం లేదని పరీక్షలు అయిపోయి దాదాపు యాభై రోజులు కావస్తున్న ప్రభుత్వం ఎందుకు నోరు మెదపడం లేదన్నారు బిజెపి నాయకులు ఇట్టి విషయాన్ని గుర్తు చేస్తే ఒవైసీ భజన చేయానిదే బిజెపి వాళ్లకు పొద్దు గడవదు అని కాంగ్రెస్ నాయకులు వెటకారంగ మాట్లాడడం చూస్తే కాంగ్రెస్ అంటేనే ముస్లింల పార్టీ అని మరోసారి రుజువయిందని అన్నారు. మరో పదిహేను రోజులైతే విద్యాసంస్థలు పునఃప్రారంభం అవుతాయని మరి చర్యలు ఎప్పుడు తీసుకుంటారని హైదరాబాద్ లోని పేదలకు ఒక న్యాయం పెద్దలకు ఒక న్యాయం తగదని వెంటనే ప్రభుత్వం స్పందించి ఒవైసీకి చెందిన అక్రమ కట్టడాలను కూల్చివేయాలని డిమాండ్ చేశారు. ఈవిషయంపై కాంగ్రెస్ పెద్దలు ఎందుకు మాట్లాడడం లేదని ఒవైసీ సోదరులు,ముస్లింలు కాంగ్రెస్ పార్టీకి ఏమైనా మేనల్లుళ్ళు అవుతారా ఏంటి అని ఘాటుగా ప్రశ్నించారు. కాంగ్రెస్ అంటేనే ఇది ముస్లింల పార్టీ అని కాంగ్రెస్ నాయకులు చేసిన వ్యాఖ్యలు నిజమేనని రుజువయిందని అన్నారు.

# సిటిజన్స్ ఫర్ నేషనల్ సెక్యూరిటీ ఆధ్వర్యంలో తిరంగా యాత్ర




**ప్రజావినికిడి,(అంబర్ పేట్):** సిటిజన్స్ ఫర్ నేషనల్ సెక్యూరిటీ ఆధ్వర్యంలో బాగ్ అంబర్పేట్ డివిజన్లో మన భారత సైనికుల ద్వారా ఆపరేషన్ సింధూర్ ను విజయవంతంగా పూర్తి చేసినందుకు గాను మనం సైతం దేశం కోసం సైనికులకు వందనం పేరు మీద తిరంగా యాత్రను బాగ్ అంబర్పేట్ డివిజన్లోని ఆంధ్ర బ్యాంక్ చౌరస్తా నుంచి అయ్యప్ప టెంపుల్,రెడ్ బిల్డింగ్, సోమ సుందర్ నగర్, రోడ్డు మీదుగా సీ.ఈ కాలనీ వరకు కొనసాగింది. యాత్రలో స్థానికంగా ఉన్న అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు. కార్యక్రమంలో బిజెపి నగర మాజీ అధ్యక్షులు డాక్టర్ ఎన్ గౌతమ్ రావు,రాష్ట్ర బిజెపి సహ కోశాధికారి ఓ.శ్రీనివాసరెడ్డి, పార్లమెంట్ బిజెపి జాయింట్ కన్వీనర్ ఏడెల్లి అజయ్ కుమార్, పి.గోవర్ధన్ రెడ్డి, జి.మల్లేష్,డివిజన్ బిజెపి అధ్యక్షులుపి.నాగరాజు చారి, కెంచే చంద్రశేఖర్, ఎన్.దత్తు, సి.జగన్,ఇమిడి రఘునందన్,కె.సురేష్ కుమార్,ఏడెల్లి బాలు, బాలకృష్ణ గౌడ్,వెంకట్ గౌడ్,దేవరుప్పుల రమేష్, ఎల్ శ్రీనివాస్, రవికాంత్,రామ్ రెడ్డి, కవిత,సునంద, విజయలక్ష్మి,వరలక్ష్మి, కనకమహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు



**ప్రజావినికిడి,(అంబర్ పేట్):** హనుమాన్ జయంతిని పురస్కరించుకొని అంబర్ పెట్ డివిజన్ లోని పలు ప్రాంతాల్లో ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించిన అంబర్ పెట్ కార్పొరేటర్ విజయ్ కుమార్ గౌడ్. ఈ సందర్భంగా కార్పొరేటర్ ప్రేమ్ నగర్ కమాన్ లోని శ్రీ హనుమాన్ కి ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం ప్రేమ్ నగర్ ఆంజనేయస్వామి గుడిలో,పటేల్ నగర్ చౌరస్తాలోని ప్రసన్నాంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం పటేల్ నగర్ దేవస్థానంలో భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు,శ్రీరామ సేవకులు,స్థానిక నాయకులు బస్తీ ప్రజలు పలు పార్టీల నాయకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# కొండగట్టుకు పోటెత్తిన భక్తులు

జగిత్యాల,**మే22ప్రజావినికిడి,**
హనుమాన్ జయంతి సందర్భంగా ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కొండగట్టు కు భక్తులు భారీగా తరలివచ్చారు. అంజన్నను దర్శించుకునేందుకు వర్షంలోనూ కాలినడకన చేరుకున్నారు. ఆంజనేయస్వామి మాలధారులు దీక్షా విరమణ చేపట్టారు. స్వామి వారిని దర్శించుకునేందుకు క్యూలైన్లలో భక్తులు బారులు తీరారు. తెల్లవారుజామున కొండగట్టులో ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్, ఎస్పీ అశోక్‌కుమార్ పరిశీలించారు. క్షేత్రస్థాయిలో తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు పలు సూచనలు చేశారు. క్యూలైన్లను కలెక్టర్ పరిశీలించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకున్నారు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613

# తెలంగాణలో వేగంగా అభివృద్ధి పనులు

## ప్రభుత్వం సహకరిస్తే..మరింత త్వరగా పూర్తి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వెల్లడి

## బేగంపేట అంతర్జాతీయ విమానాశ్రయంగా ఉందన్న కోమటిరెడ్డి

హైదరాబాద్,**మే22ప్రజావినికిడి,**
తెలంగాణలో రైల్వేల అభివృద్ధిని వేగంగా ముందుకు తీసుకెళ్తున్నామని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. బేగంపేట, కరీంనగర్, వరంగల్‌లో అత్యాధునికంగా తీర్చిదిద్దిన అమృత్ భారత్ స్టేషన్ల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. బేగంపేట రైల్వే స్టేషన్‌లో మహిళలే పని చేయబోతున్నారని తెలిపారు. దేశంలో 1,300 రైల్వేస్టేషన్లను అభివృద్ధి చేయాలని కేంద్రం నిర్ణయించిందన్నారు. ప్రమాదాలు జరగకుండా కవచ్ టెక్నాలజీని తీసుకొచ్చినట్లు తెలిపారు.'తెలంగాణలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయి. రూ.80 వేల కోట్ల పనులకు సంబంధించి ప్రణాళికలు చేస్తున్నాం. దసరా రోజు కొమురవెల్లి రైల్వేస్టేషన్‌ను ప్రారంభిస్తాం. ఎంఎంటీఎస్ రెండో ఫేజ్‌ను ప్రధాని మోదీ ప్రారంభించారు. యాదగిరిగుట్టకు కూడా ఎంఎంటీఎస్ పనులు ప్రారంభిస్తాం' అని కిషన్‌రెడ్డి తెలిపారు. తెలంగాణ అభివృద్ధికి కేంద్రం కట్టుబడి ఉందని కిషన్ రెడ్డి తెలిపారు. కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీకి ప్రధాని నరేంద్రమోడీ శంకుస్థాపన చేస్తే, మాజీ సిఎం కెసిఆర్ కనీసం రాలేదని విమర్శించారు. విప్లవాత్మకమైన అభివృద్ధి పనులు చేసి చూపిస్తామని అన్నారు. ఇప్పటికే చర్లపల్లి రైల్వేస్టేషన్ ను ప్రారంభించుకున్నామని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అప్రోచ్ రోడ్ కు భూసేకరణ పూర్తి చేయాలని సూచించారు. తెలంగాణ ప్రభుత్వం ఎంత వేగంగా సహకరిస్తే, అంతకంటే వేగంగా



కేంద్రం నిధులు మంజూరు చేస్తుందని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. అమృత్ భారత్' పథకంలో భాగంగా దేశవ్యాప్తంగా ఆధునికీకరించిన 103 రైల్వే స్టేషన్లను భారత ప్రధాని నరేంద్ర మోదీ వర్చువల్ విధానంలో ప్రారంభించారు. ఈ జాబితాలో బేగంపేట, కరీంనగర్, వరంగల్ స్టేషన్లు, ఆంధ్రప్రదేశ్‌కి చెందిన సూళ్లూరు పేట స్టేషన్‌లు ఉన్నాయి. బేగంపేట రైల్వే స్టేషన్‌లో నిర్వహించిన ప్రారంభోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం తరఫున జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి హాజరయ్యారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఇతర ప్రముఖులు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, చిన్నప్పటి నుంచి చూస్తున్న బేగంపేట స్టేషన్ ఇప్పుడు అంతర్జాతీయ విమానాశ్రయాన్ని తలపించేలా మారిందని ఆనందం వ్యక్తం చేశారు. అలాగే, భవిష్యత్‌లో మరిన్ని రైల్వే స్టేషన్ల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంతో కలిసికట్టుగా పనిచేస్తుందని హామీ ఇచ్చారు. గట్కేసర్ నుండి యాదాద్రి వరకు భక్తుల కోసం ఎంఎంటీఎస్ సర్వీస్‌ను మంజూరు చేసిన కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. నల్గొండ రైల్వే మార్గాన్ని వేగంగా అభివృద్ధి చేయాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని కోరినట్లు చెప్పారు. ఘట్ కేసర్ ? యాదాద్రి మార్గాన్ని ఆరు నెలల్లో పూర్తిచేయాలన్న దిశగా ప్రయత్నిస్తున్నామని, దీనిపై సీఎం తో చర్చించి త్వరిత క్లియరెన్స్‌కి సహకరిస్తానని తెలిపారు.

# ఫెమా నిబంధనలకు విరుద్ధంగా భూమి కొనుగోలు
# ఎమ్మెల్యే యశస్విని అత్త ఝాన్సీరెడ్డికి హైకోర్టు నోటీసులు

హైదరాబాద్,మే22(ఆర్ఎన్ఎ): పాలకుర్తి కాంగ్రెస్ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అత్త ఝాన్సీ రెడ్డికి హైకోర్టు షోకాజ్ నోటీసులు జారీ చేసింది. ఝాన్సీరెడ్డితో పాటు ఆమె భర్త రాజేందర్ రెడ్డికి కూడా నోటీసులు జారీ చేసింది. ఝాన్సీ రెడ్డి 2017లో తొర్రూరు మండలం గుర్తూరు గ్రామంలో 75 ఎకరాల భూమిని కొన్నారు. ఫెమా నిబంధనలను ఉల్లంఘించి భూమి కొనుగోలు చేసిందని దామోదర్ రెడ్డి అనే వ్యక్తి కోర్టును ఆశ్రయించాడు. నిబంధనలకు విరుద్ధంగా ఝాన్సీ రెడ్డికి పాస్ బుక్ మంజూరు చేశారని రెవెన్యూ ప్రిన్సిపాల్ సెక్రటరీ, సీసీఎల్ఏ కమిషనర్, జిల్లా కలెక్టర్, ఆర్డీఓ, తహశీల్దార్లకు సైతం హైకోర్టు నోటీసులు జారీ చేసింది. భూమి విషయంలో విచారణ పూర్తి చేసి నివేదికను అందించాలని ఈడీ జాయింట్ డైరెక్టర్ కు నోటీసులు జారీ చేసింది



హైకోర్టు. ప్రస్తుతం ఆమె పాలకుర్తి కాంగ్రెస్ ఇంఛార్జ్‌గా వ్యవహరిస్తున్నట్లు తెలిసింది. గత అసెంబ్లీ ఎన్నికల్లో పాలకుర్తి నుంచి పోటీ చేయాలని ఝాన్సీ రెడ్డి భావించారు. అప్పటి సిట్టింగ్ ఎమ్మెల్యే, మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావును ఓడించేందుకు కాంగ్రెస్ ఝాన్సీ రెడ్డిని రంగంలోకి దించేందుకు ప్లాన్ చేసింది. అయితే చివరి నిమిషంలో ఝాన్సీ భారత పౌరసత్వంపై వివాదం చెలరేగింది. ఆమె ఎన్ఆర్ఐ పౌరసత్వం కారణంగా సమస్యలు వస్తాయని భావించి కోడలు యశస్వినీ రెడ్డిని బరిలోకి దింపారు. ఎర్రబెల్లిపై ఆమె విజయం సాధించారు. ఇక చాలా ఏళ్ల క్రితమే అమెరికా వెళ్లిన ఝాన్సీ రెడ్డి అక్కడ ఉమెన్ ఎంపవర్‌మెంట్ తెలుగు అసోసియేషన్ (వేటా) ఫౌండర్, ఫౌండర్ ప్రెసిడెంట్, అడ్వయిజరీ చైర్‌గా వ్యవహరించారు. ఇక్కడ రియల్ ఎస్టేట్ వ్యాపారాలతో పాటు పలు బిజినెస్‌లు చేశారు. అనంతరం తెలంగాణ పాలిటిక్స్‌లోకి ఎంట్రీ ఇచ్చారు. ఎన్నికలకు చాలా కాలం క్రితమే స్వస్థలం పాలకుర్తికి వచ్చిన ఆమె.. పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు.

# కగారును నిలిపివేయాలి

### -ఆర్ ఎస్ పి వాల్లందాసు కుమార్

**వర్ధన్నపేట/మే22ప్రజావినికిడి,**
కగారును నిలిపివేయాలని ఆర్ ఎస్ పి వాల్లందాసు కుమార్ అన్నారు. గురువారం అయన మాట్లాడుతూ చతిస్ గడ్ ఎన్ కౌంటర్ లో మావోయిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావు తో సహా 27 మంది మావోయిస్టులు మరణించిన ఘటనపై సుప్రీంకోర్టు న్యాయమూర్తులచే న్యాయ విచారణ జరిపించి వెంటనే కగార్ ను నిలిపివేయాలని. రెవల్యూషనరీ సోషలిస్ట్ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు వల్లందాస్ కుమార్ డిమాండ్ చేశారు మావోయిస్టు అగ్ర నేతలను అరెస్టు చేయకుండా చంపివేయడం ప్రజాస్వామ్య విలువలనుప్రశ్నార్థంగా చేస్తుందని అన్నారు. మా వోయిస్టులు వామపక్ష భావజాలాన్ని అంతం చేయడమే లక్ష్యంగా ప్రధాని నరేంద్ర మోడీ కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఆపరేషన్ కగార్ చేపట్టి బూటకపు ఎన్కౌంటర్లు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మావోయిస్టు కేంద్ర కమిటీ 55 రోజులుగా కాల్పుల విరమణ శాంతి చర్చలు చేయాలని శాంతి చర్చల కమిటీ అనేక పార్టీలు సంస్థలు ప్రజలు గొంతు ఎత్తి ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేస్తుంటే కేంద్ర ప్రభుత్వం వరుసగా దాడులు చేస్తూ ప్రజా నాయకులను చంపడం మానవత్వానికి శాంతికి తీవ్రమైన విఘాతం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు మావోయిస్టు పార్టీ నుండి ఆరు లేఖలు ఒక ఇంటర్వ్యూ ద్వారా శాంతి చర్చలకు వస్తామని 2004 నాటి శాంతి చర్చలు కావాలంటూ నిజాయితీగా శాంతికి కట్టుబ డ్డామని ఆయుధ విసర్జన శాంతి చర్చల ఎజెండలో చర్చిద్దామని ప్రభుత్వాలు పదేపదే ప్రకటించే జనజీవన స్రవంతిలో కలిసే విషయం సైతం తమ కేంద్ర కమిటీ చర్చించి తగిన నిర్ణయం తీసుకుంటామని దానికి అనుకూలంగా రెండు మూడు నెలలు కాల్పుల విరమణ ప్రకటించామని కేంద్ర ప్రభుత్వానికి నిజాయితీగా విజ్ఞప్తి చేసినారు శాంతి చర్చల ప్రతిపాదనలోని నిజాయితీ సమాజం గమనించింది కానీ కేంద్ర ప్రభుత్వానికి అర్థమైనప్పటికీ వరుసగా నిర్మూలన దాడులు



చేయడం రాజ్యాంగ వ్యతిరేకమైనది కేంద్ర ప్రభుత్వం శాంతి చర్చలపై స్పందించకుండా చంపడమే మార్గం విధానాన్ని ప్రజలు ఆదివాసులు ప్రజాస్వాయవాదులు మేధావులు అన్ని పార్టీలు ప్రజా సంఘాలు ఆలోచించి ప్రజా ఉద్యమాలు నిర్మించవలసిన ఉందని అన్ని వర్గాల ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# సిఎం ఓఎస్డీ పేరుతో బెదిరింపులు

### మాజీ రంజీ క్రికెటర్ నాగరాజు అరెస్ట్

హైదరాబాద్, **మే22ప్రజావినికిడి,**
సీఎం రేవంత్‌రెడ్డి ఓఎస్డీ పేరుతో బెదిరింపులకు పాల్పడుతోన్న ఆంధ్రా మాజీ రంజీ క్రికెటర్ బుడుమూరు నాగరాజును హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్టు చేశారు. శ్రీకాకుళం జిల్లా పొలాకి మండలం యవ్వారిపేటకు చెందిన నాగరాజు ర్యాపిడో, కంట్రీ డిలైట్ ఎండీలకు ఫోన్ చేసి డబ్బులు డిమాండ్ చేసినట్టు పోలీసులకు ఫిర్యాదులు అందాయి. తాను సీఎం ఓఎస్డీ అని చెప్పుకొంటూ పలు రియల్ ఎస్టేట్ కంపెనీల ఛైర్మన్‌లకు వాట్సాప్ మెసేజ్‌లు పంపాడు. ఓఎస్డీ పేరుతో నాగరాజు ఫేక్ ఈ మెయిల్ క్రియేట్ చేసినట్టు పోలీసులు గుర్తించారు. శ్రీకాకుళంలో నాగరాజును అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్టు సైబర్ క్రైమ్ పోలీసులు తెలిపారు. గతంలో కోడెల శివరాంపై తప్పుడు కేసులు పెట్టి.. ఈ మధ్యే వాటిని వెనక్కి తీసుకున్నాడు. 2023లో శ్రీకాకుళంలో 22 కిలోల గంజాయి తరలిస్తుండగా పోలీసులు నాగరాజును అరెస్టు చేశారు.



# ఎపికి కుంకీ ఏనుగుల రాక
# పవన్ కళ్యాణ్‌కు లోకేశ్ అభినందనలు

అమరావతి,**మే22ప్రజావినికిడి,**
కర్ణాటక నుంచి ఏపీకి కుంకీ ఏనుగులు రప్పించిన నేపథ్యంలో డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ కు మంత్రి నారా లోకేశ్ అభినందనలు తెలిపారు. ఈ మేరకు 'ఎక్స్' వేదికగా ఆయన పోస్టు చేశారు. 'ఉమ్మడి చిత్తూరు జిల్లాలో రైతు సోదరుల కష్టాలకు చెక్ పెట్టేందుకు కర్ణాటక నుంచి కుంకీ ఏనుగులను రప్పించిన డిప్యూటీ సీఎం పవనన్నకు నా శుభాభినందనలు. యువగళం పాదయాత్ర సందర్భంగా ఏనుగుల విధ్వంసంతో తాము తీవ్రంగా నష్టపోతున్నామని పలమనేరు ప్రాంత రైతన్నలు నా దృష్టికి తెచ్చారు. అన్నదాతల ఇక్కట్లను తొలగించేందుకు పవనన్న ప్రత్యేకంగా చొరవ చూపి కర్ణాటక ప్రభుత్వంతో మాట్లాడి ఒప్పించారు. ఏపీ అవసరాలకు మరిన్ని కుంకీ ఏనుగులు ఇస్తామని హామీ ఇచ్చిన కర్ణాటక ప్రభుత్వానికి కూడా నా కృతజ్ఞతలని లోకేశ్ పేర్కొన్నారు.



------------

# ఆన్‌లైన్ మోసాలకు పాల్పడుతున్న ముఠా

## 150మందిని అరెస్ట్ చేసిన పోలీసులు

అనకాపల్లి **మే22ప్రజావినికిడి,** ఆన్‌లైన్ మోసాలకు పాల్పడుతున్న అంతర్జాతీయ ముఠా గుట్టును అనకాపల్లి పోలీసులు రట్టు చేశారు. అందుకు సంబంధించి 150 మందిని అరెస్ట్ చేసిన పోలీసులు.. 30 మందిపై కేసులు నమోదు చేశారు. సైబర్, ఆన్ లైన్ మోసాలపై మంగళవారం రాత్రి జిల్లా పోలీసులకు సమాచారం అందింది. దీంతో ఈ మోసాలకు పాల్పడుతున్న ముఠాలపై జిల్లా పోలీసులు గత రెండు రోజులుగా పూర్తి స్థాయిలో దర్యాప్తు చేపట్టారు. ఆ క్రమంలో అచ్యుతాపురం శివారులోని పలు అపార్ట్‌మెంట్లపై దాడి చేసి.. ఈ మోసాలకు పాల్పడుతున్న వారిని అదుపులోకి తీసుకున్నారు. ఈ అపార్ట్‌మెంట్లను ఈ ముఠా అద్దెకు తీసుకుని ఈ ఆన్‌లైన్ మోసాలకు పాల్పడుతున్నట్లు పోలీసులు తమ దర్యాప్తులో గుర్తించారు. హార్డ్ డిస్క్‌లు, కంప్యూటర్లు, బ్యాంక్ ఖాతాలకు సంబంధించిన కీలక డేటాను పోలీసులు సేకరించారు. విదేశీయుల ఖాతాలను లక్ష్యంగా చేసుకుని ఈ సైబర్ మోసాలకు ఈ ముఠా పాల్పడుతున్నట్లు పోలీసులు గుర్తించారు. ఈ అపార్ట్‌మెంట్లకు నెలకు రూ. 18 లక్షలు అ÷-దదెగా చెల్లిస్తున్నట్లు పోలీసులు విచారణలో బహిర్గతమైంది. అయితే ఈ అరెస్టయిన వారంతా యువతి యువకులే కావడం గమనార్హం. స్థానిక పోలీసులతోపాటు సైబర్ పోలీసులు ఈ దాడిలో పాల్గొన్నారు.

# వైసీపీ నేత భూమా కిషోర్ రెడ్డిపై కేసు

## టిడిపి నేత ఫిర్యాదుతో పోలీసులు చర్యలు

నంద్యాల **మే22ప్రజావినికిడి,** వైసీపీ నేత భూమా కిషోర్ రెడ్డిపై ఆళ్లగడ్డలో కేసు నమోదు అయింది. ఎర్రగుంట్లకు చెందిన నాగ ప్రసాద్ ఫిర్యాదు నేపథ్యంలో భూమా కిషోర్ రెడ్డిపై ఆళ్లగడ్డ పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ కేసు నమోదు చేశారు. ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ మాంసం దుకాణాల నుంచి కేజీ చికెన్‌పై రూ.25 అదనంగా వసూలు చేస్తున్నారంటూ వైసీపీ నేతలు ఆరోపిస్తున్న సంగతి తెలిసిందే. ఈ ఆరోపణలపై ఇప్పటికే టీడీపీ ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ ఖండించారు. అంతేకాదు మీడియా ముందుకు వచ్చి ఆమె వివరణ సైతం ఇచ్చారు. కానీ వైసీపీ మాత్రం ఈ ఆరోపణలను కొనసాగిస్తుంది.దీంతో టీడీపీ, వైసీపీ గ్రూప్‌ల మధ్య స్థానికంగా ఘర్షణలు చోటు చేసుకుంటున్నాయి. దాంతో స్థానికంగా ఉద్రిక్త వాతావరణం నెలకుంటుంది. అలాంటి పరిస్థితుల్లో ప్రజలను తప్పుదోవ పట్టించడం ద్వారా ఉద్రిక్త పరిస్థితులకు వైసీపీ వర్గీయులు కారణమవుతున్నారంటూ నాగ ప్రసాద్.. పోలీసుకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో స్థానిక వైసీపీ నేత భూమా కిషోర్ రెడ్డిపై పోలీసులు కేసు నమోదు చేశారు. అలాగే అతడి అనుచరులు అంబటి మహేశ్వర్ రెడ్డి ,శివ శంకర్ రెడ్డి, మల్లికార్జున్, రుద్ర శివ నాగిరెడ్డి, ప్రతాపరెడ్డి ,అంబటి చంద్రశేఖర్ రెడ్డిపై పలు సెక్షన్ల కింద పోలీసులు కేసు నమోదు చేశారు.

---------

# పాక్ నిఘా కార్యకర్తలతో సంభాషణ
# ఉగ్రవాదులతో లింక్ మాత్రం లేదు

## యూట్యూబర్ జ్యోతి కేసులో పోలీసుల విశ్లేషణ



న్యూఢిల్లీ **మే22ప్రజావినికిడి,** యూట్యూబర్ జ్యోతి మల్హోత్రాకు ఉపశమనం లభిస్తోంది. పాకిస్తాన్ నిఘా కార్యకర్తలతో జ్యోతి సంప్రదింపులు జరిపిందని, అయితే, ఉగ్రవాదంతో ఆమెకు ఎటువంటి సంబంధాలు లేవని పోలీసులు తేల్చారు. జ్యోతి మల్హోత్రా పాకిస్తాన్ నిఘా కార్యకర్తలతో తెలిసి సంభాషించినప్పటికీ, ఆమెకు ఉగ్రవాద కార్యకలాపాలు లేదా గ్రూపులతో సంబంధం ఉందని ఎటువంటి ఆధారాలు లేవని పోలీసులు స్పష్టం చేశారు. అంతేకాకుండా, సాయుధ దళాల గురించి లేదా వారి ప్రణాళికల గురించి మల్హోత్రాకు ఎటువంటి అవగాహన లేదని హిసార్ పోలీసు సూపరింటెండెంట్ తెలిపారు. ఆమె కాంటాక్ట్‌లలో కొందరు పాకిస్తానీ నిఘా కార్యకర్తలని తెలిసినప్పటికీ, ఆమె వారితో టచ్‌లో ఉందని ఆయన అన్నారు.'ఇప్పటివరకు, ఆమె ఏదైనా ఉగ్రవాద కార్యకలాపాలలో పాల్గొన్నట్లు లేదా ఏదైనా ఉగ్రవాద సంస్థతో ఆమె అనుబంధానికి సంబంధించిన ఆధారాలు మాకు దొరకలేదు. ఆమె ఏదైనా ఖఎక్షలను వివాహం చేసుకోవాలనుకుంటున్నట్లు లేదా మతం మార్చుకోవాలనుకుంటున్నట్లు చిత్రీకరించే ఏ పత్రాన్ని మేము కనుగొనలేదు' అని ఎస్పీ చెప్పారు. మల్హోత్రాకి చెందిన మూడు మొబైల్ ఫోన్లు, ల్యాప్‌టాప్, ఎలక్ట్రానిక్ గాడ్జెట్‌లు, వీటితోపాటు, మే 18న అరెస్టయిన వీసా ఏజెంట్ హర్కిరత్ సింగ్‌కు చెందిన రెండు మొబైల్ ఫోన్‌లను విశ్లేషణ కోసం ల్యాబ్స్‌కు పంపినట్లు ఎస్పీ వెల్లడించారు. 'జ్యోతి మల్హోత్రా ఐదురోజుల రిమాండ్‌లో ఆమెను కొన్ని కేంద్ర సంస్థలు విచారించాయి, కానీ ఆమె కస్టడీని మరే ఇతర ఏజెన్సీకి ఇవ్వలేదు. పబ్లిక్ డొమైన్‌లో వస్తున్నట్టు ఆమె 'డైరీ'లోని పేజీలు మా దగ్గర లేవు. తమ దగ్గర ఎటువంటి డైరీ లేదు,' అని ఎస్పీ స్పష్టం చేశారు. ఇలా ఉండగా, 33 ఏళ్ల ట్రావెల్ బ్లాగర్ అయిన జ్యోతి మల్హోత్రాను మే 16న పాకిస్తాన్ కార్యకర్తలతో సున్నితమైన సమాచారాన్ని పంచుకున్నారనే ఆరోపణలతో అరెస్టు చేశారు. ఆమెపై అధికారిక రహస్యాల చట్టం, 1923లోని సెక్షన్లు 3,5 ఇంకా భారతీయ న్యాయ సంహిత చట్టంలోని సెక్షన్ 152 కింద కేసు నమోదు చేశారు. రిమాండ్ కాలంలో ఆమెను, జాతీయ దర్యాప్తు సంస్థ ఇంటెలిజెన్స్ బ్యూరో అధికారులు ప్రశ్నించారు.

## వార్ 2 టీజర్ కు అన్ని వర్గాల

# ప్రేక్షకుల నుండి గుడ్ రెస్పాన్స్..!!



**ప్రజావినికిడి,(హైదరాబాద్):** యస్ రాజ్ ఫిలింస్ బ్యానర్ లో వస్తోన్న చిత్రం,వార్ 2.ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న టీజర్ ఈరోజు విడుదలైంది. ఇంటర్నెట్ అంతటా ఈ టీజర్ విధ్వంసం సృష్టించింది. 1 నిమిషం 34 సెకన్ల నిడివి గల ఈ టీజర్‌ను సూపర్ స్టార్ హృతిక్ రోషన్ X (గతంలో ట్విట్టర్)లో షేర్ చేశారు. జూనియర్ ఎన్టీఆర్ ను వార్ ఫ్రాంచైజీకి స్వాగతించారు.కబీర్ పాత్రలో,హృతిక్ జూనియర్ ఎన్టీఆర్ కు సవాలుతో కూడిన స్వాగతం పలికారు, “అలాగే ఇది ప్రారంభమవుతుంది, ఎన్టీఆర్,సిద్ధంగా ఉండండి, దయకు చోటు లేదు.నరకానికి స్వాగతం.ప్రేమతో, కబీర్. హృతిక్ రోషన్ మొదట యస్ రాజ్ ఫిలింస్ యొక్క మూడవ స్పై యూనివర్స్ చిత్రం వార్ అనే పేరుతో 2019లో విడుదలైంది. ఈ చిత్రం ఆల్-టైమ్ బ్లాక్‌బస్టర్ గా ఆ సంవత్సరంలో అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రంగా అవతరించింది. స్పై ఫ్రాంచైజీ నేపథ్యంలో థ్రిల్,యాక్షన్ తో వార్ 2 కొనసాగుతోంది. ఈసారి జూనియర్ ఎన్టీఆర్ విలన్ గా నటిస్తున్నారు.టీజర్ లో హృతిక్ రోషన్ తన కబీర్ పాత్రను ఎంత పవర్ఫుల్ గా, భయంకరమైన అవతారంలో తిరిగి చూపిస్తున్నారు. ప్రేక్షకులపై శాశ్వత ప్రభావాన్ని చూపే విజువల్స్ తో హృతిక్ రోషన్ తన ప్రతిభను పెంచుతున్నట్లు కనిపిస్తుంది.నటుడు కత్తితో కంచె వేయడం, భారీ కండరపుష్టిని ప్రదర్శించడం, అడ్రినలిన్ పంపింగ్, కార్ ఛేజింగ్ లు, వంటివి కనిపిస్తాయి. 2023లో YRF యొక్క టైగర్ 3లో వార్ 2ని ఎండ్-క్రెడిట్ సన్నివేశంగా ప్రకటించారు.హృతిక్ కబీర్ ఎప్పుడూ లేనంత క్రూరంగా మరియు ఘోరంగా తిరిగి వస్తాడని హామీ ఇచ్చిన సన్నివేశం, టీజర్ లో కనిపించే గ్లింప్స్ తో నటుడు ఖచ్చితంగా కొత్త ప్రమాణాలను నెలకొల్పాడు. భారతీయ వినోద పరిశ్రమలో 25వ మైలురాయిని జరుపుకుంటున్న హృతిక్ రోషన్,ఈసారి వార్ 2 తో తన ప్రేక్షకుల ఆసక్తిని రేకెత్తించడానికి మరోసారి సిద్ధంగా ఉన్నాడు.ధూమ్ 2, అగ్నిపథ్,వార్,విక్రమ్ వేద, ఫైటర్ వంటి చిత్రాలతో శాశ్వత ప్రభావాన్ని సృష్టించిన హృతిక్ రోషన్,పెద్ద తెరపై శైలిని నిర్వచించే యాక్షన్ థ్రిల్లర్‌లను, చిరస్మరణీయ పాత్రలను అందించడానికి కట్టుబడి ఉన్నాడు. ఎన్టీఆర్ పుట్టినరోజు విడుదలైన ఈ టీజర్ కు మంచి రెస్పాన్స్ లభిస్తోంది,ఇటు అభిమానుల్లో మరియు సినీ వర్గాల్లో మంచి అంచనాలు నెలకొన్నాయి.

ఆదిత్య చోప్రా యష్ రాజ్ ఫిల్మ్స్ నిర్మించిన వార్ 2 కి అయాన్ ముఖర్జీ దర్శకత్వం వహించాడు,అతను మొదటిసారి హృతిక్ రోషన్‌తో కలిసి పని చేస్తున్నాడు.వార్ 2 లో హృతిక్‌తో పాటు జూనియర్ ఎన్టీఆర్, కియారా అద్వానీ నటించారు.ఈ చిత్రం ఆగస్టు 14,2025న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది.

# నయన్ అప్పుడే మరో అవకాశం..?



కోలీవుడ్ స్టార్ హీరోయిన్ నయనతార ఈమధ్య కాస్త ఫాం కోల్పోయినట్టు అనిపించినా మళ్లీ తిరిగి వరుస ఛాన్స్ లు అందుకుంటుంది. తమిళ్ లోనే కాదు తెలుగులో కూడా నయన్ తిరిగి అవకాశాలు అందుకుంటుంది. మెగాస్టార్ చిరంజీవి అనిల్ రావిపూడి కాంబినేషన్ సినిమాలో నయనతార హీరోయిన్ గా లాక్ అయ్యింది. ఆ సినిమా ఓకే అవ్వడమే ఆలస్యం నయనతారకి తెలుగులో మళ్లీ వరుస ఛాన్స్ లు వస్తున్నట్టు తెలుస్తుంది.

మెగా 157 ఆఫర్ అందుకున్న అమ్మడు ఆ సినిమా లో ఆన్ బోర్డు అని అనౌన్స్ చేయడమే ఆలస్యం మరో ఆఫర్ కూడా అమ్మడికి వచ్చినట్టు తెలుస్తుంది. ఒక క్రేజీ స్టార్ హీరో సినిమాలో నయనతార ని హీరోయిన్ గా తీసుకోవాలని అనుకుంటున్నట్టు తెలుస్తుంది. నయనతార కూడా ఆ మేకర్స్ కి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టు తెలుస్తుంది. ఐతే ఆ ప్రాజెక్ట్ ఏంటి దాని వివరాలు మాత్రం బయటకు రాలేదు.

తమిళ్ లో స్టార్ గా కొనసాగుతున్న టైం లో కూడా తెలుగు ఆఫర్లను కాదనకుండా చేస్తూ వచ్చింది నయనతార. మన స్టార్స్ అయిన ప్రభాస్, ఎన్ టీ ఆర్ లతో కలిసి పనిచేసిన నయనతార సీనియర్ స్టార్స్ చిరంజీవి బాలకృష్ణ వెంకటేష్ నాగార్జునలతో కలిసి నటించింది. ఐతే కొన్నాళ్లుగా తెలుగు సినిమాలకు దూరంగా ఉన్న ఈ అమ్మడు మళ్లీ చిరు సినిమాతో రీ ఎంట్రీ ఇస్తుంది. ఐతే చిరు సినిమా ఇలా సైన్ చేసిందో లేదో మరో అవకాశం కూడా అమ్మడి తలుపు తట్టిందని తెలుస్తుంది.

నయనతార మెగా సినిమాతో పాటు చేయనున్న ఆ నెక్స్ట్ సినిమా ఏది ఆ ఛాన్స్ ఎవరు అందుకుంటున్నారు అన్నది తెలియాలి ఉంది. ఐతే ఓ పక్క కోలీవుడ్ లో కూడా తన ఫాం ఏమాత్రం తగ్గకుండా కొనసాగిస్తుంది నయనతార. లేడీ సూపర్ స్టార్ ట్యాగ్ లైన్ కి న్యాయం చేస్తూ నయన్ చేస్తున్న సినిమాలు వాటి ఫలితాలు ఆమె ఫ్యాన్స్ ని సూపర్ సాటిస్ఫై చేస్తున్నాయి. మరి నయన్ దూకుడు చూస్తుంటే మళ్లీ తెలుగు తమిళ్ లో అదరగొట్టేందుకు సిద్ధమవుతుందనిపిస్తుంది. నయన్ తమిళ్ లో కూడా రెండు సినిమాలు చేస్తుంది. వాటితో కూడా మరోసారి తన స్టామినా చూపించాలని ఫిక్స్ అయ్యింది. ఐతే నయన్ తెలుగు రీ ఎంట్రీ ఆమె ఫ్యాన్స్ కి సూపర్ జోష్ అందిస్తుంది.

# ఉస్తాద్ కూడా లైన్ లోకి




పవన్ కళ్యాణ్ సినిమా అంటేనే ప్రేక్షకుల్లో విపరీతమైన క్రేజ్ ఉంటుంది. రాజకీయంగా బిజీగా ఉన్నప్పటికీ సినిమాల మీద తన ఫ్రీక్వెన్సీ తగ్గించని పవన్, ఇప్పుడు మరోసారి కెమెరా ముందుకు వస్తున్నారు. ‘గబ్బర్ సింగ్’ తరవాత హరీష్ శంకర్ – పవన్ కళ్యాణ్ కాంబోలో వస్తున్న ‘ఉస్తాద్ భగత్ సింగ్’ సినిమా షూటింగ్ జూన్ నుండి మళ్లీ ప్రారంభం కానుంది. ఈ సినిమా ఇప్పటికే టైటిల్, లుక్ పోస్టర్లతో మాస్ ఫ్యాన్స్ లో హైప్ క్రియేట్ చేసింది.మైత్రి మూవీ మేకర్స్ భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్న ఈ చిత్రం కోసం గత కొంతకాలంగా ఎదురుచూస్తున్న ఫ్యాన్స్ కి ఇది మంచి గుడ్ న్యూస్. షూటింగ్ ఆలస్యం కావడంపై అసంతృప్తి వ్యక్తం చేసిన అభిమానులకు, జూన్ షెడ్యూల్‌తో ఈ సినిమా మళ్లీ హై స్పీడ్‌లో వెళ్తుందని మేకర్స్ ప్రకటించారు. తాజాగా విడుదలైన పోస్టర్ పవన్ మాస్ ఇమేజ్‌కు చక్కటి ప్రతిరూపంగా నిలిచింది. రెండు చేతులు కలిపే స్టైల్, డైనమిక్ డిజైన్‌తో విడుదలైన ఈ పోస్టర్ మాస్ హైప్‌ను మళ్లీ రెట్టింపు చేసింది.ఈ సినిమాలో శ్రీలీల కథానాయికగా నటిస్తుండగా, సంగీతాన్ని రాక్‌స్టార్ దేవి శ్రీ ప్రసాద్ అందిస్తున్నారు. ‘గబ్బర్ సింగ్’ తరవాత మళ్లీ పవన్ %-% డీఎస్పీ కాంబోకి ఓ బ్లాస్టింగ్ మాస్ ఆల్బమ్ కోసం అభిమానులు ఎదురుచూస్తున్నారు. పవన్ స్టైల్‌కు తగినట్లు స్క్రిప్ట్ డిజైన్ చేసినట్లు సమాచారం. పవన్ రాజకీయ స్థాయిలో ప్రజలతో కలిసే మార్గం, ఆయన నమ్మకాలు.. వీటికి తగ్గట్లు కథ రూపొందించారని బజ్ ఉంది.ఓ భారీ మాస్ ఎంటర్‌టైనర్ గా ఈ సినిమా తెరపై వచ్చేందుకు సిద్ధమవుతోంది. హరీష్ శంకర్ కూడా మళ్లీ తన మార్క్ డైలాగ్ రైటింగ్‌తో పవన్ అభిమానులకు బాక్సాఫీస్ పండగ చూపించనున్నాడు. ఈ ప్రాజెక్ట్ త్వరగా పూర్తిచేసి విడుదల చేసేందుకు మేకర్స్ స్పీడ్ పెంచుతున్నారు. ఈ మధ్య పవన్ కళ్యాణ్ సినిమాలు పొలిటికల్ డీలేలకు గురవుతున్న సందర్భంలో, ‘ఉస్తాద్ భగత్ సింగ్’ షూట్ రీస్టార్ట్ అవుతుండటం అభిమానుల లోని నిరాశను తొలగించింది.జూన్ షెడ్యూల్‌లో పవన్ పూర్తి డేట్స్ ఇవ్వనుండటంతో కథనం మెరుగ్గా ప్రోగ్రెస్ అవుతుందనడం ఖాయం. ఇక పవన్ %-% హరీష్ కాంబో బలం ఎలా ఉంటుందో తెలియాలి అంటే మరికొంత కాలం ఆగాల్సిందే. ఇప్పటికే హరిహర వీరమల్లు షూటింగ్ పూర్తి చేసిన పవన్ మరోవైపు %ూ+% సినిమాకు కూడా ఫినిషింగ్ టచ్ ఇస్తున్నారు. ఈ రెండు సినిమాలు ఇదే ఏడాదిలో వచ్చే అవకాశం ఉంది.

## కేన్స్‌లో సిందూరంతో

# ఐశ్వర్య రాయ్...

### ఉగ్రవాదంపై పోరుకు ప్రతీక అన్న సెలీనా

?



కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్ 2025 వేడుకల్లో భారతీయ నటి ఐశ్వర్య రాయ్ బచ్చన్ తన ప్రత్యేకమైన ఆహార్యంతో అందరి దృష్టిని ఆకర్షించారు. మే 21న జరిగిన ఈ కార్యక్రమంలో ఆమె పాపిటలో సిందూరం ధరించి కనిపించడం విశేషం. సంప్రదాయ భారతీయ ఆభరణాలతో, తెల్లటి చీరలో మెరిసిన ఐశ్వర్య, సిందూరంతో తన లుక్‌ను పూర్తిచేశారు. ఈ ఫోటోలు ఇంటర్నెట్‌లో వేగంగా వైరల్ అయ్యాయి.ఐశ్వర్య రాయ్ సిందూరంతో కనిపించడంపై ప్రముఖ నటి సెలీనా జైట్లీ స్పందించారు. సిందూరం ధరించడం వెనుక ఉన్న లోతైన అర్థాన్ని వివరిస్తూ ఆమె సోషల్ మీడియాలో ఒక పోస్ట్ చేశారు. కేవలం సంప్రదాయానికే పరిమితం కాకుండా, ఉగ్రవాదం, అసహనం వంటి వాటికి వ్యతిరేకంగా సిందూరం ఒక బలమైన సందేశాన్ని ఇస్తుందని సెలీనా అభిప్రాయపడ్డారు.తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో సెలీనా జైట్లీ ఈ విషయంపై స్పందిస్తూ, “ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా సిందూరం ట్రెండ్ అవుతోంది. ఇది కేవలం వైవాహిక బంధానికి చిహ్నం మాత్రమే కాదు. భారతదేశపు సామూహిక స్ఫూర్తికి, ప్రేమకు, త్యాగానికి, ప్రతిఘటనకు ఇది ఒక శక్తివంతమైన ప్రతీకగా నిలుస్తోంది. దీని అందం గురించి ప్రపంచం మాట్లాడుకుంటున్నప్పుడు, మనకు దీని అసలు అర్థం గుర్తుండాలి. ఇది పవిత్రమైనది, శక్తివంతమైనది, ఇప్పుడు ఇదొక స్టేట్ మెంట్ కూడా” అని రాసుకొచ్చారు.“సిందూరం అనేది కేవలం వ్యక్తిగత విషయం కాదు, ఉగ్రవాదానికి వ్యతిరేకంగా నిలబడటానికి, జవాబుదారీతనం డిమాండ్ చేయడానికి, శాంతియుతంగా జీవించే మన హక్కును కాపాడుకోవడానికి ఇది ఒక పిలుపు” అని సెలీనా పేర్కొన్నారు. మనం ప్రేమించే వారిని, కోల్పోయిన వారిని, తిరిగి తీసుకురావడానికి పోరాడుతున్న వారిని సిందూరం ద్వారా గౌరవిస్తామని ఆమె తెలిపారు. “దీన్ని కేవలం సంప్రదాయంగానే కాకుండా, అది సూచించే ప్రతీదాన్ని కాపాడుకుంటామని చేసే ప్రమాణంగా ధరిస్తాం” అని సెలీనా వివరించారు.కాగా, ఐశ్వర్య రాయ్ తన దంతపు రంగు చీరను, సాంప్రదాయ ఆభరణాలను సిందూరంతో జతచేసి కేన్స్‌లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.

# ధనుష్ హీరోగా అబ్దుల్ కలాం బయోపిక్




భారతదేశం గర్వించదగ్గ శాస్త్రవేత్త, మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జీవితం వెండితెరపై ఆవిష్కృతం కానుంది. ‘కలాం’ పేరుతో తెరకెక్కుతున్న ఈ ప్రతిష్ఠాత్మక బయోపిక్‌లో ప్రఖ్యాత నటుడు, జాతీయ అవార్డు గ్రహీత ధనుష్ ప్రధాన పాత్ర పోషించనున్నారు. కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ఈ సినిమాను అధికారికంగా ప్రకటించారు. ఈ వార్త యావత్ భారతీయ సినిమా ప్రేక్షకుల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. టాలీవుడ్ నిర్మాత అనిల్ సుంకర కూడా ఈ చిత్ర నిర్మాణంలో పాలు పంచుకుంటుండడంతో తెలుగువారిలోనూ ఈ సినిమాపై ఆసక్తి నెలకొంది.రామేశ్వరం నుంచి రాష్ట్రపతి భవన్ వరకు సాగిన డాక్టర్ కలాం ప్రస్థానం ఎంతో స్ఫూర్తిదాయకం. రాకెట్ శాస్త్రంలో నిష్ణాతుడిగా, అలుపెరగని ఆశావాదిగా ఆయన ప్రసిద్ధులు. ‘మిసైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా’గా పేరుగాంచిన ఆయన, నిరాడంబరమైన కుటుంబం నుంచి వచ్చి గొప్ప ఏరోస్పేస్ శాస్త్రవేత్తగా, దార్శనికుడిగా, ప్రజల రాష్ట్రపతిగా ఎదిగారు. ఆయన ఆత్మకథ ‘వింగ్స్ ఆఫ్ ఫైర్’ నేటికీ ఎన్నో తరాలకు ప్రేరణనిస్తోంది. ఈ చిత్రంలో డాక్టర్ కలాం పాత్రలో ధనుష్ కనిపించనుండటం విశేషం. ‘ఆదిపురుష్’ చిత్రంతో వార్తల్లో నిలిచిన ఓం రౌత్ ఈ బయోపిక్‌కు దర్శకత్వం వహించనున్నారు.ఈ సినిమా గురించి దర్శకుడు ఓం రౌత్ మాట్లాడుతూ, “నిజమైన రాజనీతిజ్ఞులు కరవైన ఈ కాలంలో, కలాం గారు రాజకీయాలకు, అల్పత్వానికి అతీతంగా నిలిచారు. విద్య, నైపుణ్యం, స్వదేశీ ఆవిష్కరణల శక్తికి ఆయన ప్రతీక. ఆయన కథను తెరపైకి తీసుకురావడం ఒక కళాత్మక సవాలు, నైతిక, సాంస్కృతిక బాధ్యత. ఇది ప్రపంచ యువతకు, ముఖ్యంగా గ్లోబల్ సౌత్ యువతకు స్ఫూర్తినిచ్చే కథ. ఇది నా జీవితంలో అత్యంత ముఖ్యమైన అనుభవం. ఆయన జీవితం ఒక పాఠం, అది ఎవరైనా, ఎక్కడివారైనా కనెక్ట్ అవుతుంది,” అని తెలిపారు.మిసైల్ కార్యక్రమాలు, రాష్ట్రపతి పదవి వెనుక ఉన్న వ్యక్తి, కవి, ఉపాధ్యాయుడు, శాస్త్రాన్ని, ఆధ్యాత్మికతను తన ప్రతి మాటలోనూ ప్రతిఫలించిన కలల మనిషి జీవితాన్ని ఈ చిత్రం ఆవిష్కరించనుంది. ఇది కేవలం రాజకీయ జీవిత చరిత్ర మాత్రమే కాకుండా, నాయకత్వం, దేశ నిర్మాణంపై ఒక లోతైన విశ్లేషణగా ఉంటుందని చిత్ర యూనిట్ చెబుతోంది.

# ‘పెద్ది’ కోసం హైదరాబాద్‌లో ఊరు



మెగా గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ బుచ్చిబాబు సానా కాంబినేషన్ లో తెరకెక్కుతోన్న పాన్ ఇండియా మూవీ ‘పెద్ది’కి ఎనౌన్స్ చేసినప్పుడే భారీ స్థాయిలో అంచనాలు ఏర్పడ్డాయి. రామ్ చరణ్, జాన్వీ కపూర్, దివ్యేందు శర్మ, శివరాజ్ కుమార్, జగపతిబాబు లాంటి కీలక తారాగణం ఉండటంతో ఈ సినిమా ఓ స్పెషల్ క్రేజును సొంతం చేసుకుంది. మైత్రి మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సమర్పణలో వస్తోన్న ఈ మూవీని వృద్ధి సినిమాస్ పతాకంపై వెంకట సతీష్ కిలారు నిర్మిస్తున్నారు.లేటెస్ట్ గా హైదరాబాద్ శివార్లలో వేసిన భారీ విలేజ్ సెట్లో కీలక షెడ్యూల్‌ను ప్రారంభించారు. ఇప్పటికే ఫస్ట్ గ్లింప్స్ తో పాన్ ఇండియా రేంజ్ కు తగ్గట్టుగా సినిమాకు క్రేజ్ ఏర్పడింది. ఇక ఇప్పుడు సినిమా షూటింగ్ స్పీడ్ పెరిగింది. లేటెస్ట్ గా ఒక కీలక ఘట్టంలోకి పెద్ది ఎంట్రీ ఇస్తున్నాడు. సినిమాలో ఓ భారీ యాక్షన్ బ్లాక్, టాకీ పార్ట్‌ను లేటెస్ట్ షెడ్యూల్‌లో చిత్రీకరించనున్నారు.సెట్ డిజైన్ విషయంలో ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న బుచిబాబు టీమ్, అత్యంత డిటెయిల్డ్ గా గ్రామీణ వాతావరణాన్ని తీర్చిదిద్దింది. ఈ సందర్భంగా సోషల్ మీడియాలో షేర్ చేసిన ఫోటోలు ఫ్యాన్స్‌ను ఫిదా చేస్తున్నాయి. స్ట్రాంగ్ గా కనిపిస్తున్న చరణ్ లుక్ లాంగ్ హెయిర్, గడ్డం లుక్ వైరల్‌గా మారింది. యాక్షన్ ఎమోషన్స్‌తో కూడిన ఈ సినిమాలో చరణ్ పాత్రలో చాలా డెప్త్ ఉంటుందని సమాచారం.‘ఉప్పెన’ తర్వాత దర్శకుడు బుచ్చిబాబు సానా చేస్తున్న ఈ సినిమాకు ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తుండగా, సినిమాటోగ్రాఫీని రత్నవేలు అందిస్తున్నారు. అలాగే నేషనల్ అవార్డ్ విజేత నవీన్ నూలి ఎడిటింగ్ బాధ్యతలు చూసుకుంటున్నారు. మరోవైపు ప్రొడక్షన్ డిజైనర్ అవినాష్ కొల్లా సెట్‌లకు ప్రత్యేక కేరెక్టర్ తీసుకొచ్చారు. రామ్ చరణ్ ఓ రఫ్ అండ్ రస్టిక్ పాత్రలో కనిపించబోతున్న ఈ సినిమా 2026 మార్చి 27న గ్రాండ్‌గా విడుదల కానుంది

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613